మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించాలి

## రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి

**వనపర్తిరూరల్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి సూచించారు. సోమవారం వనపర్తి మార్కెట్ యార్డ్ నందు మెప్మా (మహిళా సంఘం) వారి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని,గత ప్రభుత్వ నాయకులు వరి వేస్తే ఉరే అని రైతులను బెదిరించారని అన్నారు. ప్రజా ప్రభుత్వం వరి వేయటానికి రైతులను ప్రోత్సహిస్తుందని తెలిపారు. నిర్వాహకులతో మాట్లాడుతూ రైతులకి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు చేయాలి అని పేర్కొన్నారు. సన్న వడ్లకు రూ.500ల బోనస్ అందించిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రైతు సమస్యల విషయంలో ప్రజా ప్రభుత్వం రాజీ పడేది లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రతి గింజ కొనుగోలు చేస్తాం, కొనుగోలు పూర్తయిన వెంటనే ఒకటి రెండు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ కమిషనర్, ప్రభుత్వ అధికారులు, వనపర్తి జిల్లా ఏఐసిసి అధ్యక్షులు నాగార్జున, వనపర్తి మండల్ ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు ఎత్తం చరణ్ రాజ్,తదితరులు పాల్గొన్నారు.



వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి



ఇందిరమ్మ చీరలు అందజేస్తున్న మహబూబ్‌నగర్ కార్పొరేషన్ మేయర్ గుమ్మాల్ మమతా శ్రీనివాస్, తదితరులు

# మహిళా అభ్యున్నతికి పెద్దపీట

## అర్హులైన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు

## మహబూబ్‌నగర్ కార్పొరేషన్ మేయర్ గుమ్మాల్ మమతా శ్రీనివాస్

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** మహిళా అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మహబూబ్‌నగర్ కార్పొరేషన్ మేయర్ గుమ్మాల్ మమత శ్రీనివాస్ అన్నారు. మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో సంక్షేమ పథకాల అమలు దిశగా మరో ముందడుగు పడిందని,ప్రజాపాలన ప్రగతిప్రణాళికలో భాగంగా ఇందిరమ్మచీరల పంపిణీ చేశారు.మేయర్ గుమ్మాల్ మమత చేతుల మీదుగా ఆయా వార్డులో ఉత్సాహంగా "ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. 60వ వార్డు కార్పొరేటర్ ఉమర్ జబియుల్లా కొత్వాల్, 59వ వార్డు కార్పొరేటర్ మొహమ్మద్ తాహెర్ పాషా,56వ వార్డు కార్పొరేటర్ కె. సువర్ణతో కలిసి ఆయా వార్డులో ఇందిరమ్మ చీరలను పంపించేశారు.

**అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ..**

చీరలపంపిణీ అనంతరం 59వ డివిజన్‌లోని అంగన్‌వాడీ కేంద్రాన్ని మేయర్ స్వయంగా సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని రికార్డులను పరిశీలించి, చిన్నారులకు అందిస్తున్న భోజన నాణ్యతను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు ప్రభుత్వం నిర్దేశించిన పోషకాహారం సక్రమంగా అందుతుందో లేదో అడిగి తెలుసుకున్నారు.





స్కూటీలు, ట్రైసైకిళ్ళు అందజేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

# వికలాంగులకు అండగా ప్రభుత్వం..

## దివ్యాంగులకు స్కూటీలు, ట్రై సైకిళ్ళ పంపిణీ

## దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

**దేవరకద్ర,ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** దివ్యాంగులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, దివ్యాంగులు సమాజంలో మంచిగా ఎదగాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆకాంక్షించారు. సోమవారం దేవరకద్ర మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వికలాంగులకు స్కూటీలు, ట్రై సైకిళ్ళను ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ వికలాంగుల సంక్షేమం ప్రభుత్వం ప్రధాన లక్ష్యం, వారికి అవసరమైన సదుపాయాలను అందించడం ద్వారా స్వలంబన సాధించేందుకు ప్రభుత్వం కట్టుబడిఉందని తెలిపారు. ఈ పరికరాలు వికలాంగుల రోజువారి జీవితాన్ని సులభతరం చేస్తాయని, వారి జీవనోపాధికి తోడ్పడతాయని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన దివ్యాంగులు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి,ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, అంజన్ కుమార్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప, రాచాల యుగంధర్, వివిధ గ్రామాల అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సీ.హెచ్.ప్రియాంక

# స్వీయ జనగణన పూర్తి చేయాలి

## నారాయణపేట జిల్లా కలెక్టర్ సీ.హెచ్.ప్రియాంక

**నారాయణపేట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లాలో ఉపాధ్యాయులందరూ స్వీయ జనగణనను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సీ. హెచ్. ప్రియాంక సూచించారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) జిల్లా శాఖ ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఆమె ఈ సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనగణన ప్రక్రియలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు గ్రామ స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ పారదర్శకంగా, ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించి జనగణనను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్షులు నరసింహ, జిల్లా కోశాధికారి కిషోర్ కుమార్, జిల్లా నాయకులు సీతారాములు, శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే మండల అధ్యక్షులు, కార్యదర్శులు రవికుమార్, చిన్న నరసింహులు, మహిళా విభాగం నాయకులు పద్మావతి, నవ్య శ్రీ, వేదావతి, స్వాతి తదితరులు హాజరయ్యారు.

# దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

## మే 4 నుంచి 9 వరకు రైతు వారోత్సవాలు

## మే 10 లోపు స్వీయ గణన

## ఆన్లైన్ చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ ఖుష్బూ

## ప్రజావాణికి 102 వినతులు



ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ కుష్బూ గుప్తా

**మహబూబ్‌నగర్‌బ్యూరో,ఏప్రిల్ 27,ప్రభాతవార్త :** ప్రజావాణిలో అర్జిదారుల నుంచి స్వీకరించిన దరఖాస్తులను ఆలస్యం చేయకుండా సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టర్ ఖుష్బూగుప్తా,అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కార్యాలయం సమావేశం మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ హరిప్రియతో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అర్జిదారుల సమస్యలను సావధానంగా విన్నారు. వారి సమస్యలను పరిష్కరించడానికి జిల్లా యంత్రాంగం తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ భరోసా ఇచ్చారు. అధికారులను నిర్దేశిస్తూ, ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను అధికారులు పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించేందుగు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజావాణిలో పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖ, జిల్లా సంక్షేమం,భూసర్వే రికార్డులు,గృహ నిర్మాణం,రోడ్డురవాణా, బ్యాంకింగ్, పోలీస్, విద్య, వైద్యం, గ్రామీణ అభివృద్ధి తదితర శాఖలకు సంబంధించిన మొత్తం 102వినతులను అధికారులు నమోదు చేసుకున్నారు. ప్రజావాణి అనంతరం జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా జిల్లా అధికారులతో సమావేశమై, ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 27 నుండి మే 2వరకు బాలల భద్రత, డ్రగ్స్ నిరోధం పై విస్తృత కార్యక్రమాలు చేపట్టాలనీ తెలిపారు. దీనికి సంబంధించి అన్ని గ్రామాలలో ఆంగన్‌వాడీ సిబ్బందిని భాగస్వామ్యం చేయాలని, పిల్ల భద్రత అలాగే మాదక ద్రవ్యాల నివారణపై విస్తృత స్థాయి అవగాహన కార్యక్రమాలను చేయాలని సూచించారు.

**రైతు వారోత్సవం ...**

అలాగే, మే 4 నుండి మే 9 వరకు వ్యవసాయ శాఖ ద్వారా రైతు వారోత్సవం నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. వ్యవసాయ అవగాహన వారంలో చేపట్టాల్సిన కార్యక్రమాలకు సంబంధించి అన్ని శాఖల అధికారులు రోజువారీ షెడ్యూల్‌ను సవివరంగా సిద్ధంచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈఅవగాహన కార్యక్రమాలకు సర్పంచ్‌లను, ఎమ్మెల్యేలను,ఇతర ప్రజా ఆహ్వానించాలని వారికి కూడా అవగాహన కార్యక్రమాలలో భాగస్వామ్యం చేయాలన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మూడోవ దశ మే 2న నియోజకవర్గ స్థాయి కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారులు ఆయా నియోజక వర్గాలలో చేపట్టిన సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాల వివరాలతో సిద్ధంగా ఉండాలని అన్నారు. నియోజకవర్గ స్థాయిలో నిర్వహించే కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులను ఆహ్వానించి సమావేశాలు నిర్వహించాలన్నారు. జనాభా గణనకు సంబంధించిన తొలిదశ స్వీయగణన (సెల్ఫ్ ఎన్యుమరేషన్) ప్రక్రియలో భాగంగా, జిల్లా అధికారులు తమ వివరాలను మే 10లోపు సెన్సస్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. స్వీయ గణన చేస్తున్నప్పుడు సెల్ఫీ తీసుకుని వాట్సాప్ గ్రూపుల్లో షేర్ చేయడం ద్వారా, ఇతర అధికారులు, ఉద్యోగులు, ప్రజల్లో అవగాహన పెంపొందించాలన్నారు. ఏప్రిల్ 28న కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశా) సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు ఉదయం 10 గంటలకు హాజరై, జిల్లాలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలపై సమగ్ర నివేదికలతో సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ ఛాంబర్లో జిల్లా సంక్షేమ శాఖ ద్వారా బాలల భద్రత, మత్తు పదార్థాల నిరోధం పై రూపొందించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె ఎల్ బి హరిప్రియ, జిల్లా రెవెన్యూ అధికారి రామ్ రెడ్డి, ఆర్‌డిఓ నవీన్, జడ్‌పి సిఈఓ ఇన్‌చార్జ్ డిపిఓ వెంకట్ రెడ్డి, డిఆర్‌డిఓ నరసింహులు, వివిధ శాఖ జిల్లా అధికారులు, అర్జిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

## వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి



వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజనగరం 12వార్డు,గోపాల్‌పేట మండలకేంద్రంలోని తాడిపత్రి, పోల్కొపహాడ్ గ్రామాలలో, రేవల్లి మండల కేంద్రంలో మహిళా సమైక్య, సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రలను సోమవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని, కేంద్రం వద్ద రైతులు సేద తీరేందుకు సరైన ఏర్పాట్లను చేయాలని సూచించారు. తేమ శాతం వచ్చిన వెంటనే వడ్లను కొనుగోలు –మిగతా4లో..

# పెట్రోల్, డీజిల్ కొరతలేదు

## డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా

## కృత్రిమ కొరత సృష్టిస్తే డీలర్ల పై చర్యలు

## జిల్లా స్థాయి ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ

## సమావేశంలో కలెక్టర్ కుష్బూ గుప్తా

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత లేదని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు. సోమవా రం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్ చాంబర్‌లో జిల్లాస్థాయి ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించి పెట్రోల్, డీజిల్ సరఫరా పై సమీక్షించారు. జిల్లాలో గత రెండువారాల నుండి ఇప్పటి వరకు పెట్రోల్, డీజిల్ స్టాక్, సరఫరా, నిల్వ ల గురించి కలెక్టర్ సమీక్షించి ప్రతి రోజు నివేదిక సమర్పించాలని అన్నారు. రెండు వారాల్లో –మిగతా4లో..



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ కుష్బూ గుప్తా

# దత్తత సహాయ కేంద్రం ప్రారంభం

## పిల్లల భద్రత, సంకల్పంతో ముందుకు సాగాలి

## జిల్లా కలెక్టర్ సీ.హెచ్.ప్రియాంక

**నారాయణ పేట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దత్తత సహాయ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక సోమవారం ప్రారంభించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా, బాలల భద్రత వారోత్సవాల సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలను దత్తత తీసుకునే వారు చట్టబద్ధంగా మాత్రమే ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. చట్టాన్ని అతిక్రమించి పిల్లల్ని కొనుగోలు లేదా విక్రయం చేస్తే తీవ్రమైన చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. దత్తత తీసుకోవాలనుకునే వారు సంబంధిత గైడ్‌లైన్స్‌ను అనుసరించాలని తెలిపారు. అనంతరం నిర్వహించిన మిషన్ వాత్సల్య కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ సంకల్పం ఉంటే సాధించనిదంటూ ఏదీ లేదు అని అన్నారు. చిన్న కుటుంబాల నుంచి వచ్చినవారూ కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదిగిన ఉదాహరణలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని ప్రతిరోజూ కృషి చేస్తే విజయాన్ని సాధించవచ్చని పేర్కొన్నారు చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూషన్ విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్, వారి భవిష్యత్ లక్ష్యాలను తెలుసుకున్నారు 18 సంవత్సరాల తర్వాత యువతకు ఆఫ్టర్ కేర్ పునరావాసం ద్వారా విద్య, నైపుణ్యాల అభివృద్ధి, ఉద్యోగ అవకాశాలు, నివాసం, మానసిక మార్గదర్శకత్వం వంటి సహాయాలు అందుతాయని వివరించారు. అనంతరం అనాథ పిల్లలకు జనన,ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలు, బ్యాంకు ఖాతా పత్రాలు, ఆరోగ్య బీమా కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫణీంద్ర రెడ్డి, శ్రీను, డీడబ్ల్యూఓ రాజేందర్ గౌడ్, జిల్లా బాలల సంరక్షణ అధికారిణి కరిష్మా, చైల్డ్ వెల్ఫేర్ అధికారి నర్సిములు, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



దత్తత సహాయ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్

# అన్నదాతల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## పర్యాటక , సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి

## రవాణాకు లారీల కొరత లేకుండా చూడాలని అధికారులకు ఆదేశం




నిర్ణీత తేమ శాతం, నాణ్యత ప్రమాణాలను పాటించాలంటున్న మంత్రి

**కొల్లాపూర్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని పర్యాటక,సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. కొనుగోలు కేంద్రంలో నిల్వ ఉన్న పంటను తరలించేందుకు లారీల కొరత ఉందని రైతులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై తక్షణమే స్పందించిన మంత్రి జూపల్లి మార్క్‌ఫెడ్ డీఎంతో ఫోన్‌లో మాట్లాడారు. మొక్కజొన్న కొనుగోలు చేసిన వెంటనే రవాణా జరిగేలా చూడాలని, లారీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు పంటను తీసుకువచ్చిన వెంటనే తూకం వేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు స్పష్టం చేశారు. రైతులు తమ పంటను నిబంధనల ప్రకారం నిర్ణీత తేమ శాతం, నాణ్యత ప్రమాణాలతో కేంద్రాలకు తీసుకురావాలని మంత్రి సూచించారు. కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించేందుకు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. పెద్దకొత్తపల్లిలో కేంద్రం ఏర్పాటుతో పరిసర గ్రామాల రైతులకు రవాణా ఖర్చులు తగ్గి, సమయం ఆదా అవుతుందని, దళారుల బెడద లేకుండా రైతులకు మెరుగైన మద్దతు ధర లభిస్తుందని చెప్పారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మార్కెటింగ్ శాఖ అధికారులు, పీఏసీఎస్ ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి నూతన డీఎస్పీగా జి.గిరిబాబు

## ప్రజల సమస్యలు వేగంగా పరిష్కారం

## ప్రజా భాగస్వామ్యంతో శాంతి భద్రతలు



బాధ్యతలు చేపడుతున్న జి.గిరిబాబు

**వనపర్తి,ఏప్రిల్27, ప్రభాతవార్త:** సోమవారం రోజు వనపర్తి నూతన డీఎస్పీగా జి.గిరిబాబు అధికారికంగా పదవి బాధ్యతలు స్వీకరించారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల జిల్లా పోలీసు శిక్షణ కళాశాలలో డీఎస్పీగా విధులు నిర్వహించిన గిరిబాబు బదిలీపై వనపర్తి డీఎస్పీగా నియమితులయ్యారు.ఇప్పటివరకు వనపర్తి డీఎస్పీగా సేవలందించిన వెంకటేశ్వరరావు హైదరాబాద్ డిజిపి కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా నూతన డిఎస్పీ మాట్లాడుతూ వనపర్తి సబ్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతలను కాపాడడం తన ముఖ్య బాధ్యతగా భావిస్తున్నట్లు నూతన డీఎస్పీ తెలిపారు. నేరాల నియంత్రణలో ఎటువంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. ప్రజలతో సత్సంబంధాలు నెలకొల్పుతూ పోలీసింగ్" విధానాన్ని మరింత బలోపేతం చేస్తామని, ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండే పోలీసింగ్ అందిస్తామని తెలిపారు. పోలీసుశాఖ ప్రజల రక్షణ కోసం నిబద్ధతతో పనిచేసే సేవా సంస్థ. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం నా ప్రాధాన్యత. నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటూనే, ప్రజల విశ్వాసాన్ని గెలుచుకునే విధంగా పనిచేస్తాం. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం అత్యంత కీలకమని పోలీసు అధికారులందరు ప్రజలతో కలిసి పనిచేయాలని అన్నారు.



తడిసిన ధాన్యం

# అకాల వర్షం.. మార్కెట్‌లో తడిసిన ధాన్యం, రైతుల ఆవేదన

**నారాయణపేట ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** నారాయణపేటలో పట్టణ కేంద్రంలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ అకాల వర్షం కురవడంతో వ్యవసాయ మార్కెట్‌లో నిల్వ ఉంచిన వరి ధాన్యం తడిసిపోయింది. కళ్ల ముందు ఆరుగాలం కష్టపడి పండించిన పంట నానిపోతుండటంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మార్కెట్‌లో తాడిపత్రి కొరత కారణంగా పలువురు రైతులు తమ ధాన్యాన్ని రక్షించుకోలేకపోయారు. కొందరికి మాత్రమే తాడిపత్రి అందించగా, మరికొందరు రైతులు సహాయం కోసం ఎదురుచూస్తూ ఇబ్బందులు పడ్డారు. మార్కెట్ కార్యాలయంలో అధికారులు ఉన్నప్పటికీ సరైన చర్యలు తీసుకోవడం లేదని –మిగతా4లో..

## జనగణనతోనే అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే

**అచ్చంపేట,ఏప్రిల్,27 ప్రభాతవార్త:** జనగణనతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. సోమవారం హైదరాబాద్ ఆయన నివాసంలో ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా తన కుటుంబ వివరాలను నమోదు చేసుకుని స్వీయగణన పూర్తిచేశారు.ఆయన మాట్లాడుతూ దేశంలో,రాష్ట్రంలో అభివృద్ధిలో అత్యంత కీలకమైనది జనగణన అన్నారు. ప్రభుత్వం రూపొందించే ప్రతి సంక్షేమ పథకం, అభివృద్ధి ప్రణాళికకు జనగణన ద్వారా వచ్చే గణాంకాలే ప్రాతిపదిక అని పేర్కొన్నారు. డిజిటల్ స్వీయ గణన పద్ధతి ద్వారా ప్రజలు తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకోవడం వల్ల సమయం ఆదా అవ్వడమే కాకుండా, ఖచ్చితమైన సమాచారం ప్రభుత్వానికి చేరుతుందని సూచించారు. జనగణనలో ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా గ్రామాల్లోని ప్రజలకు ఆన్‌లైన్ నమోదుపై అవగాహన కల్పించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, యువత విద్యావంతులు చురుకైన పాత్ర పోషించాలని కోరారు. ఈ డిజిటల్ విప్లవంలో భాగస్వాములు కావాలని, స్వీయ గణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. ఆయనతో పాటు అచ్చంపేట తహసిల్దార్ సైదులు ఉన్నారు.



స్వీయ గణన కార్యక్రమం ప్రారంబిస్తున్న దృశ్యం

## ప్రశాంతంగా మున్సిపల్ కోఆప్షన్ సభ్యుల ఎన్నిక

**ఆత్మకూరు 27 ,ఏప్రిల్ ప్రభాతవార్త:** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సోమవారం రోజు జరిగిన మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎన్నిక ప్రశాంతంగా కొనసాగింది. మున్సిపల్ పాలక పక్షంలో 10 వార్డు సభ్యుల గాను ఆరు వార్డు సభ్యులను కాంగ్రెస్ పార్టీ గెలుచుకోగా మూడు స్థానాలను బిజెపి ఒక స్థానాన్ని బిఆర్ఎస్ క వివాసం చేసుకున్న విషయం పాఠకులకు జీతమే. ఆత్మకూరు మున్సిపాలి టీలో ప్రాతినిధ్యం దక్కించుకునేందుకు ఎస్సీ వర్గానికి చెందిన పలువురు నామినేషన్ దాఖలు చేసినప్పటికీ చివరకు రెండు కో ఆప్షన్ నెంబర్లను బీసీలకు మరో రెండు ఆప్షన్ మెంబర్లను ముస్లిం మైనారిటీలకు కేటాయించడంతో ఎస్సీలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.బిసి నుండి కోఆప్షన్ సభ్యులుగా కడియాల శ్రీనివాసులు మరియు సౌజన్య గంగాధర్ లను ఎందుకోగా ముస్లిం మైనార్టీ వర్గం నుండి జహంగీర్‌తో పాటుగా సనా బేగంను మున్సిపల్ కోఆప్షన్ సభ్యులుగా ఎన్నికైనట్లుగా ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ శశిధర్ విలేకరులకు తెలిపారు. మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎన్నికైన వారి చేత మున్సిపల్ కమిషనర్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ అధ్యక్షత వహించగా ఆత్మకూరు మున్సిపల్ చైర్ పర్సన్ నాగమణి వైస్ చైర్ పర్సన్ నల్లగొండ శ్రీనివాసులు మున్సిపల్ కౌన్సిలర్లు దండు శ్రీనివాసులు, కోట్ల తిరుపతయ్య, సాజిదా బేగం, తదితరులతో పాటుగా బిజెపి మరియు టిఆర్ఎస్ పార్టీలో చెందిన మున్సిపల్ కౌన్సిలర్లు కూడా పాల్గొన్నారు.



కోఆప్షన్ సభ్యులుగా ఎన్నికైన వారిని సన్మానిస్తున్న మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్

## ఉపాధ్యాయులకు శిక్షణ ప్రారంభం

**వడ్డేపల్లి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** వడ్డేపల్లి పురపాలక సంఘం పరిధిలో నిర్వహించబడనున్న జనగణన-2027 కార్యక్రమం సందర్భంలో జనగణకులుగా నియమించబడిన ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ శిక్షణ కార్యక్రమం శాంతినగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం నుండి 29.04.2026వరకు ప్రతిరోజూ ఉదయం 10:00గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు నిర్వహించబడనుంది.శిక్షణా కార్యక్రమం మొదటి రోజున మున్సిపల్ కమిషనర్ ఎస్. రాజయ్య ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగణన కార్యక్రమం దేశాభివృద్ధికి అత్యంత ప్రాముఖ్యమైనదని, ప్రతి ఒక్కరు తమకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో,ఖచ్చితత్వంతో నిర్వర్తించాలని సూచించారు. సరైన సమాచారం సేకరణ ద్వారా ప్రభుత్వ పథకాల రూపకల్పనకు, అమలుకు బలమైన ఆధారాలు లభిస్తాయని తెలిపారు. అలాగే జనగణనలో పాల్గొనే ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ, ప్రజలతో సౌమ్యంగా వ్యవహరించి, పూర్తి వివరాలనుసేకరించాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జనగణన విధానాలు, సమాచార సేకరణ పద్ధతులు, డిజిటల్ సాధనాల వినియోగం తదితర అంశాలపై వివరణాత్మకంగా అవగాహన కల్పించనున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది జనగణకులుగా నియమించబడిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
మహిళలు, బాలల భద్రతపై అవగాహన



జనగణకులకు శిక్షణ ఇస్తున్న అధికారులు

## వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య ఆధ్వర్యంలో నిర్వహణ

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ భరోసా కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని సిఎంఆర్ షాపింగ్ మాల్, చెన్నై షాపింగ్ మాల్, సౌత్ ఇండియా షాపింగ్ మాల్‌లలో మహిళలు బాలల భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వన్ టౌన్ సిఐ అప్పయ్య లింగ సమానత్వం, మహిళల భద్రత, వేధింపుల నివారణ, పిల్లల సమగ్ర పెంపకం, సోషల్ మీడియా ప్రభావం, సైబర్ నేరాలపై ప్రజలకు వివరంగా తెలియజేశారు. ముఖ్యంగా మహిళలు బాలబాలికలు ఎదుర్కొనే సమస్యలు, వాటి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, పోలీస్ శాఖ అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి మహిళలు, బాలబాలికల రక్షణకు సహకరించాలని పిలుపునిచ్చారు. అలాగే ఎస్ఐ శ్రీనివాసులు, భరోసా సబ్ ఇన్స్పెక్టర్ అరుణ భరోసా సిబ్బంది పాల్గొన్నారు.



మహిళలకు అవగాహన కల్పిస్తున్న సిఐ అప్పయ్య

## పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కారించాలి

**ఉప్పునుంతల, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** మండలంలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అర్ ఎంప్లాయిస్ సిఐటియు అనుబంధం ఆదరణలో ఎంపీడీవో కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న 4 నెలల వేతనాలు సత్వరమే ఇవ్వాలని, వేసవికాలంలో పని భారం తగ్గించాలని, పంచాయతీ కార్మికులకు యూనిఫాం అందజేయాలని డిమాండ్ చేస్తూ పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపిడిఓ వరుణ్ తేజకు అందజేశారు.ఈ ఆందోళన కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చింతల నాగరాజు, గ్రామపంచాయతీ కార్మికులు కృష్ణారెడ్డి,బొల్లుభీమయ్య,వంగూరి వెంకటస్వామి, చిక్కుడు రాం చంద్రయ్య, ఆలూరి రాజలింగం, కలమండల దాసు,నవనిత, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఎంపిడిఓకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**దామరగిద్ద ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** దామరగిద్ద మండలంలోని అయ్యవారిపల్లి శివారులో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుని ఒకరు మృతి చెందిన ఘటన వెలుగులోకి వచ్చింది. మద్దూర్ గ్రామానికి చెందిన తిరుమలప్ప (56), తన కూతురు జ్యోతి (20)తో కలిసి తమ మోటార్ సైకిల్ (టిఎస్ 06 ఇటి 8960)పై అయ్యవారిపల్లి సమీపంలోని తమ పొలానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.మార్గమధ్యంలో అయ్యవారిపల్లి మలుపు వద్ద, వెనుక నుంచి వేగంగా వస్తున్న పల్సర్ ఎన్ఎస్ 160 బైక్‌ను నడుపుతున్న మోమినాపూర్ గ్రామానికి చెందిన బోయిని వెంకటేష్ (తండ్రి: కనకప్ప) నిరక్ష్యంగా వాహనం నడుపుతూ వచ్చి వారి బైక్‌ను ఢీకొట్టాడు.దీంతో తిరుమలప్ప, జ్యోతి ఇద్దరూ రోడ్డుపై పడిపోయి గాయపడ్డారు.ఈ ప్రమాదంలో తిరుమలప్పకు తలకు తీవ్ర గాయం కాగా, జ్యోతికి కూడా గాయాలు అయ్యాయి.వెంటనే స్థానికులు అంబులెన్స్ ద్వారా మద్దూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అనంతరం తిరుమలప్పను మెరుగైన చికిత్స కోసం మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు పరీక్షి ంచి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.ఈ ఘటనపై తిరుమలప్ప భార్య చెన్నమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.మృతుడికి భార్యతో పాటు నలుగురు కుమార్తెలు ఉన్నారు.



ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు

# ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ స్విలర్ జూబ్లీ వేడుకలు



జెండాను ఎగురవేస్తున్న పార్టీ అధ్యక్షుడు సత్తూర్ బస్వరాజ్‌గౌడ్



జడ్చర్ల మున్సిపాలిటీ 24వ వార్డు కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి



జెండా ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నేత మందడి సరోజ్‌రెడ్డి

**- బీఆర్ఎస్ జెండా ఆవిష్కరించిన పార్టీ అధ్యక్షుడు బస్వరాజ్‌గౌడ్**

**- బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు**

**భూత్పూర్,ఏప్రిల్ 27,ప్రభాతవార్త :** భారత రాష్ట్రీయ సమితి(బీఆర్ఎస్) 25వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం భూత్పూర్ పట్టణ,రూరల్ ప్రాంతాలలో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.భూత్పూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని జాతీయ రహదారి కూడలిలో బీఆర్ఎస్ పార్టీ జెండాను మండల అధ్యక్షుడు,మున్సిపల్ మాజీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ ఆవిష్కరించారు.ఈసందర్భంగా మాట్లాడుతూ తమ పార్టీ అధినేత,మాజీ సీఎం,తెలంగాణ సాధకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు(కేసీఆర్) పాతికేళ్ల క్రితం తెలంగాణ ప్రజల ఆర్తనాదాలు,ఆకలికేకలు, వలసలు, ఉద్యోగాలు,నీళ్లు,నిధుల వంటి ప్రధాన అంశాలే ప్రధాన ఎజెండాగా తెలంగాణ రాష్ట్ర సమితి(టీఆర్ఎస్)ని 2001 ఏప్రిల్ 27న హైదరాబాద్‌లోని కొండా లక్ష్మణ్ బాపూజీ స్వగృహం జలదృశ్యలో తెలంగాణ సాధనే ప్రధాన లక్ష్యంగా టీఆర్ఎస్ ప్రకటించారు.తదుపరి రాజకీయ పరిణామాల దృష్ట్యా జాతీయ రాజకీయాల నేపథ్యంలో టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చారన్నారు.మాజీ సీఎం కేసీఆర్ నేతృత్వంలో గులాబీ జెండే తెలంగాణను సాధించిందన్నారు.తెలంగాణ ఆకాంక్షను తీర్చిన కేసీఆర్ రెండు పర్యాయాలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేశారన్నారు.ప్రతీ బీఆర్ఎస్ కార్యకర్త పార్టీ పటిష్టతకు, రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ అధికారం చేపట్టే దిశగా పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్,టి మురళిధర్‌గౌడ్,సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్,తూము శ్రీనివాస్ రెడ్డి,నాల్గొవార్డు కౌన్సిలర్ గడ్డం ప్రేమ్‌కుమార్,మేకల సత్యనారాయణ,రాము రాథోడ్,మొహ్మద్ సాధిక్,సత్తూర్ అశోక్‌గౌడ్,సత్తూర్ సురేష్‌గౌడ్,గడ్డం రాములు,సత్తూర్ రాకేష్‌గౌడ్,యాదిరెడ్డి,వడ్ల బ్రహ్మయ్య,గడ్డం బీమస్వామి,సత్తూర్ తిరుపతయ్యగౌడ్,దొబ్బలి శ్రీశైలం,గోపాల్,రామస్వామి,రెడ్యానాయక్,గడ్డం యాదయ్య,వడ్ల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**అమిస్తాపూర్‌లో..** భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అమిస్తాపూర్‌లో బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ నియోజకవర్గ నేత మందడి సరోజ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మూష బాలస్వామి,మూష సాయిలు,రామకృష్ణ,అజీజ్,జాకీర్,ఆగిరిసత్యం,రాము,పవన్,సురేష్,ఆగిరివెంకటేష్, బండారి శ్రీనివాసులు,మూష నర్సింహులు,శ్రీశైలం,వెంకటేష్, లడ్డు,మున్ను,రహమతుల్లా ఇతర నాయకులు పాల్గొన్నారు.

**అన్నాసాగర్‌లో..** బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం భూత్పూర్ మండలం అన్నాసాగర్ గ్రామంలో గ్రామ సర్పంచి ఆల శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు,నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచి ఆల శ్రీకాంత్‌రెడ్డి బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కంపిలి చెన్నకేశవులు, గొడుగు అంజనేయులు,బోయ చెన్నయ్య,మైనార్టీ నాయకుడు ఎండీ షాకీర్,వడ్డె లక్ష్మణ్,వడ్డె వెంకటేష్,శ్రీను,శశిబాబు,నవీన్,రమేష్,ఈటె రామకృష్ణ,బోయ నారాయణ,శశిబాబు తదితరులు పాల్గొన్నారు.

**తాటిపర్తిలో..** భూత్పూర్ మండలంలోని తాటిపర్తి గ్రామంలో గ్రామ సర్పంచి హబీబా ఫసియొద్దిన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగియి.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి ఆకుల వెంకటయ్యతో పాటు వార్డు సభ్యులు,బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

### తెలంగాణలో బీఆర్ఎస్‌ది ప్రత్యేక స్థానం

**జడ్చర్ల మున్సిపాలిటీ 24వ వార్డు కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి**

**జడ్చర్ల, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** ప్రత్యేక రాష్ట్ర సాధన తెలంగాణ ఆవిర్భావంలోనే కాదు తెలంగాణ రాష్ట్రం ఉన్నంతవరకు బిఆర్ఎస్‌ది ప్రత్యేక స్థానం ఉంటుందని 24వ వార్డు కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డు క్లబ్ రోడ్‌లో కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర సాధనలో చారిత్రాత్మక పాత్ర పోషించి, ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తోందన్నారు. పార్టీ నాయకత్వం చూపుతున్న దిశలో ముందుకు సాగుతూ ప్రజాసేవే ప్రధాన లక్ష్యంగా కొనసాగిస్తామని అన్నారు. రాష్ట్ర సాధనతో పాటు అభివృద్ధి కూడా సమానంగా ముఖ్యమని పేర్కొంటూ, 24వ వార్డులో పలుఅభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు ,ముఖ్యంగా రహదారుల అభివృద్ధి,డ్రైనేజ్ వ్యవస్థ మెరుగుదల,తాగునీటి సరఫరా అంటే కార్యక్రమాలను వార్డులో 100పూర్తి చేసేదిశగా కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు.కార్యక్రమంలో జడ్పీ మాజీవైస్‌చైర్మన్ కోడగల్ యాదయ్య,జడ్చర్ల మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ సారిక రామ్మోహన్, నాయకులు నాగిరెడ్డి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు

**ఆత్మకూర్ ఏప్రిల్27, ప్రభాతవార్త:** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో సోమవారం రోజు బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో ఏర్పాటుచేసిన టిఆర్ఎస్ పార్టీ పథకాన్ని ఆత్మకూరు మండల పార్టీ అధ్యక్షులు రవికుమార్ యాదవ్ ఆవిష్కరించగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన టిఆర్ఎస్‌పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈసందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ ఆరోగ్యారెంటీలు అమలు చేస్తామని అడ్డగోలు వాగ్దానాలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో ప్రజలు పెద్ద ఎత్తున బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. బి ఆర్ఎస్ ఆవిర్భావం ద్వారానే తెలంగాణ కళా సహకారమయిందని ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్తించాలని మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించకపోతే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పదవి దక్కేనా అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రజాపాలన పై దృష్టి పెట్టి ప్రజల సమస్యల పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి పుట్టగతులు లేకుండా చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల మాజీ పరిషత్ అధ్యక్షులు బంగారు శ్రీనివాసులు బిఆర్ఎస్ నాయకులు కోటేశ్వర్, పట్టణ అధ్యక్షులు జానకి రాములు, కొత్త బోయ శేఖర్, మండల రామకృష్ణ, వీరేశలింగం, బిఆర్ఎస్ విద్యార్థి సంఘం నాయకులు రియాజ్ అలీ తదితరతో పాటుగా పలువు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ఖిల్లాలో ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు

**ఖిల్లా గణపురం ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గణపురం స్థానిక బస్టాండ్ ఆవరణలో మండల పార్టీ అధ్యక్షులు రాళ్ల కృష్ణయ్య ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు వనపర్తి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 9 ఏళ్ల పాటుబిఆర్ఎస్ పార్టీ పేదల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి నిరుపేదల గుండెల్లో గూడు కట్టుకొని ఉందని కరువు నేల తెలంగాణ రాష్ట్రానికి సాగు త్రాగునీరు తీసుకురావడానికి టిబిఆర్ఎస్‌పార్టీ కృషి చేసిందని కొనియాడారు తిరిగి అధికారంలోకి వస్తామని ప్రజలు బిఆర్ఎస్ పార్టీని తెలంగాణలో అధికారంలోకి తెచ్చి మళ్ళీ కేసీఆర్ను ముఖ్యమంత్రిని చేయాలని గ్రామాలలో ప్రజలు కంకణం కట్టుకొని ఎదురుచూస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు పురేందర్‌రెడ్డి సురేందర్,మన్నెంగౌడ్ ఆంజనేయులుగౌడ్, సురేందర్ రెడ్డి, బాల్రెడ్డి, గొడుగు సత్యం, కృష్ణయ్య గౌడ్, తిరుమలేష్, పలువురు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### ఘనంగా బీఆర్ఎస్ 25వ ఆవిర్భావ వేడుకలు

**అచ్చంపేట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** భారత రాష్ట్ర సమితి 25వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణ కేంద్రంలో పార్టీ శ్రేణులు ఘనంగా పార్టీ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. సోమవారం పట్టణంలో ఉప్పునుంతల కూడలి వద్ద సీనియర్ నాయకులు పోకల మనోహర్, తులసి రామ్, పర్వతాలు, రమేష్ రావు, జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముందుగా భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినాక పదేళ్ల బిఆర్ఎస్ పాలన ప్రజలకు ఎంతో మేలు చేసిందని తెలిపారు. ప్రజా పలన అంటూ కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన తర్వాత, ఇచ్చిన హామీలు నెరవేర్చక పోవడం ఒక ఎత్తు అయితే రాష్ట్రంలో పాలన గాడి తప్పి నడుస్తుంది అన్నారు. విద్యా, వైద్యం, పట్ల పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అచ్చంపేట నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కంకణ బద్ధులు కావాలని సూచించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ కౌన్సిలర్లు రమేష్ రావు, మన్ను పటేల్, అంతటి శివ,నాయకులు సాంబయ్య, కొర్ర వంశీ నాయక్, సుల్తాన్, ఖలీల్ ఖాన్, రాజేష్ యాదవ్, నిరంజన్, కిట్టు, పటేల్, బెల్లి బాలరాజు, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు

**దామరగిద్ద, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** దామరగిద్ద మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుభాష్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించామని పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మోసం తప్ప సంక్షేమ పథకాలు అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ కార్యదర్శి వన్నాడి చంద్రకాంత్, మాజీ ఎంపీపీ బక్క నర్సప్ప, వెంకట్ రెడ్డి, పోలీస్ పటేల్ బసంత్ రాజు, మాల ఐక్యవేదిక అధ్యక్షుడు గ్యాంగ్ హనుమంతు, ఎం.హనుమంతు, భీంషప్ప, మాజీ ఎంపిటిసి రోషనప్ప, గజలప్ప, ప్రవీణ్, ఇండ్ల మైపాల్, ఉలిగుండ వెంకటేష్, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ అంజి పుట్టి తదితర పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఉప్పునుంతల, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం మండలంలో బిఆర్ ఎస్ పార్టీ, తెలంగాణ రాష్ట్ర బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు అచ్చంపేట నియోజకవర్గ ఇంచార్జి నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి సూచనల మేరకు మండలంలో బిఆర్ ఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు.మండల కేంద్రమైన ఉప్పునుంతల పోచమ్మ చౌరస్తాలో తెలంగాణ భారత రాష్ట్ర సమితి పార్టీ జెండాను గ్రామ కమిటీ అధ్యక్షుడు మెడమెనీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎగుర వేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు మేడమెనీ శ్రీనివాసులు, అచ్చంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, అచ్చంపేట పాలశీతలికరణ మాజీ చైర్మన్ కట్ట గోపాల్ రెడ్డి, సిహెచ్ సుధాకర్, చిన్న జంగయ్య, బింగి పర్వతాలు, ఆలూరి శ్రీశైలం, కమ్మరి వెంకటేష్, రామస్వామి గౌడ్, ఆలూరి వెంకటేష్, బొల్లె మల్లయ్య, మహేష్ , బొల్లె పాకుల స్వామి, వెంకటయ్య, కృష్ణయ్య, నిరంజన్ ,పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం కెసిఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు.పెద్దాపూర్ గ్రామంలో బిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొత్త రవీందర్ రావు ఆధ్వర్యంలో పార్టీ జెండా ఎగురవేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అదే విధంగా తాడూరు, పెనిమిళ్ళ గ్రామాలలో బిఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

### టీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం జెండా ఆవిష్కరణ

**నారాయణపేట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా ఊట్కూరు మండలం అమీన్పూర్ గ్రామంలో టీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ 25 ఏళ్ల ఘన చరిత్ర కలిగినదని పేర్కొన్నారు. అంబేద్కర్ సిద్ధాంతాలను ఆచరిస్తూ ప్రత్యేక తెలంగాణ సాధన కోసం పోరాడి, ఢిల్లీ వరకు ఒత్తిడి తీసుకెళ్లి రాష్ట్రాన్ని సాధించిందని గుర్తుచేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో అణగారిన వర్గాల సమస్యలు పెరిగాయని ఆరోపిస్తూ,వారి గొంతుకగా బీఆర్ఎస్ నిలుస్తోందని తెలిపారు. రాబోయే రోజుల్లో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ రెడ్డి, ఆర్.అనిల్ కుమార్, దొబ్బలి రమేష్,శంకర్ రెడ్డి,కుర్వ వన్నప్ప, పి.శేఖర్,గోవర్ధన్ రెడ్డి, సిద్ధప్ప, బదలీ బాబు సి.రాజు,బంగాలి తమన్నా, మైబు,రాయిమతుల్ల, చిన్న వన్నప్ప, దొబ్బలి శంకర్, ఆనంద్, బాలప్ప శేఖర్ ఎర్ర శంకరప్ప తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు

**మదనాపురం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ 25వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాల్లో గులాబీ సంబరాలు అంబరాన్నంటాయి. మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు.మండల కేంద్రంలో పట్టణ అధ్యక్షుడు ఆవుల బాలకృష్ణ ఆధ్వర్యంలో గులాబీ జెండాలను ఎగురవేసి అమరులకు నివాళులర్పించారు. అనంతరం కార్యకర్తలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ జై తెలంగాణ నినాదంతో ప్రత్యేక రాష్ట్ర సాధనే లక్ష్యంగా ఆవిర్భవించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగరాజ్, చాంద్ పాషా, కర్ణాకర్ యాదవ్, మనోజ్ కుమార్, దేశ్ వెంకటేష్, మాజీ సర్పంచ్ ఆంజనేయులు, మహేం దర్, మన్యం, సూరిబాబు,నరసింహ గౌడ్, వెంకటేష్ నాయుడు, దేశి రాములు, కావలి రంగన్న, రాహుల్, అమీర్ ,బలరాం, నరసిం హ,తదితరులు పాల్గొన్నారు.

### వచ్చేది టీఆర్ఎస్ ప్రభుత్వమే

**పార్టీ మండల అధ్యక్షులు కోట రాము**

**చిన్న చింతకుంట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** 2019 ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని పార్టీ మండల అధ్యక్షులు కోట రాము ధీమా వ్యక్తం చేశారు. సోమవారం భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ తెచ్చిన పార్టీ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడిన పార్టీ బిఆర్ఎస్ యే నని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకై చావు అంచుల వరకు వెళ్లి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్ తెలంగాణ జాతిపిత అని ఆయన అన్నారు. గత పది సంవత్సరాలలో గ్రామాలను అభివృద్ధి చేసిన ఘనత అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందని మాజీ సర్పంచ్ మోహన్ గౌడ్ తెలిపారు .బిఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే బలమన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమానికై పాటుపడిన పార్టీ బిఆర్ఎస్ ఒక్కటేనని పార్టీ సీనియర్ నాయకులు కరుణాకర్ రెడ్డి తెలిపారు. అన్ని వర్గాల సహకారంతో రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని మాజీ జెడ్పీటిసి నంద్యాల వెంకటేశ్వర్ రెడ్డి జోష్యం చెప్పారు అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో నాయకులు బసిరెడ్డి సంతోష్ రెడ్డి, గోపీనాయక్ తండ సర్పంచ్ రాములు నాయక్, మాజీ సర్పంచులు రవీందర్ రెడ్డి, రఘువర్ధన్ గౌడ్, ఎస్టీ సెల్ నాయకుడు సురేందర్ నాయక్ ,మల్లెల బాలరాజ్, సాయిలు యాదవ్ ,గూడూరు ఉప సర్పంచ్ కురుమూర్తి, మహిపాల్, ఆర్నాల్డ్ ,రియాజ్ , డోలు సాయిలు, ప్రసాద్ గౌడ్, నరసింహ, ఆయా గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జెండా ఆవిష్కరిస్తున్న గ్రామ సర్పంచి ఆల శ్రీకాంత్‌రెడ్డి



ఆవిర్భావ వేడుకలు జరుపుకుంటున్న దృశ్యం



బిఆర్ఎస్ పార్టీ నాయకులు జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం



బిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకల్లో నేతలు



ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో బిఆర్ఎస్ నాయకులు



ఉప్పునుంతల పోచమ్మ చౌరస్తాలో బిఆర్ ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ



పార్టీ జెండాను ఎగరవేసి నినాదాలు చేస్తున్న బిఆర్ఎస్ నేతలు



పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో బిఆర్ఎస్ నాయకులు

## ప్రజాసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

**మదనాపురం,ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** ప్రజాసంక్షేమమమే ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు.సోమవారం అజ్జకొల్లు గ్రామానికి చెందిన ముదిరాజు సంఘం సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూఎన్నికల ముందు ప్రజ లకు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తూ వస్తుందని, ఇది చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు లేనిపోని కుంటి సాకులు చెప్పడం విడ్డూరంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నాయకులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే బూటకపు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ప్రజలకు చెప్పిన హామీల ప్రకారం ఆరు గ్యారెంటీ లను క్రమబద్ధంగా అమలు చేస్తూ వస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అంతకు ముందు అజ్జ కొల్లు గ్రామానికి చెందిన చెందిన వాకిటి రవి , పరశురాములు, విష్ణు, బాలరాజు బాలకృష్ణ, మన్యం, పరమేష్, తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలోకి ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి కండువాకప్పి స్వాగతం పలికారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ప్రశాంత్, మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి, నాయకులు వాకిటి సత్యం, సాయిబాబా, రాజిరెడ్డి, సుదర్శన్ గౌడ్, జూరాల రాములు, తోకల రవి,రాజు, రామకృష్ణ ,అంజి తదితరులు ఉన్నారు.

## వాలీబాల్ శిక్షణ శిబిరం 3ఏర్పాటు

**వీపనగండ్ల ఏప్రిల్ 27, ప్రభాతవార్త;** వనపర్తి జిల్లా యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో కల్వరాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలంగాణ క్రీడ ప్రాంగణంలో వాలీబాల్ ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని సోమవారం నాడు ఆ గ్రామ సర్పంచ్ బండారి రాముడు ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి నాగర్ కర్నూల్ జిల్లా టూరిజం అధికారి నరసింహ ఉపాధ్యాయులు జితేంద్ర గౌడ్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వేసవి సందర్భంగా విద్యార్థులు యువకులు కు ఉచితంగా వాలీబాల్ శిక్షణా కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో గ్రామంలోని యువకులు పాల్గొని క్రీడలను ఆస్వాదించాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకట రాజయ్య సురేష్ గోపాల్ శివుడు వెంకటేష్ గణేష్ రాఘవేంద్ర గ్రామ పెద్దలు మరియు ఫిజికల్ డైరెక్టర్ నందిమల్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సన్న రకాల వరి ధాన్యానికి 500 బోనస్

**వీపనగండ్ల ఏప్రిల్ 27 ప్రభాతవార్త;** సన్న రకాల వరి ధాన్యానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం 500 బోనస్ క్వింటాలు చొప్పున ఇవ్వడం జరుగుతుందని కాంగ్రెస్ నాయకులు వల్లభాపురం నారాయణరెడ్డి వీపనగండ్ల రవీందర్ రెడ్డి వెంకట్ స్వామి తదితర నాయకులు అన్నారు. మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో సోమవారం నాడు వరి కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ ముంత జ్యోతి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు మహిళా కేంద్రాల ద్వారా వరి కొనుగోలు చేయడం ఎంతో సుభాషించకమని దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న బోనస్సు రైతులకు పింటాకు 500 చొప్పున అందివ్వడం జరుగుతుందని వారు తెలిపారు ఇందులో ఏ గ్రేడ్ కు 23 89 రూపాయలు బి గ్రేడ్ కు 2369 ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు కలానికి వచ్చినటువంటి వరి ధాన్యం ఏదైతే ఉందో ప్రభుత్వం విధించిన నిబంధన ప్రకారం క్షేమశాతం బట్టి కొనుగోలు చేయాలని వారు సూచించారు రైతులు కూడా ఎలాంటి ఇబ్బందులు పడకుండా కొనుగోలు కేంద్రాలకు సహకరించాలని వారు సూచించారు ఈ కార్యక్రమంలో మహిళా సంఘం గ్రామ అధ్యక్షురాలు సగనమోని రాధా వెలుగు సిసి శ్రీ కాశీనాథ్ నాగరాజు వివో గుంటి పుష్పావతి మరియు ఆ గ్రామ బిఆర్ఎస్ నాయకులు సురేష్ రెడ్డి, ముంత శేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సు నిర్వహణ

**ధన్వాడ,ఏప్రిల్ 27 ప్రభాతవార్త;** ధన్వాడ మండల కేంద్రంలోని అంబేద్కర్ కళాభవనంలో ఓఎంఎఫ్ (ఆపరేషన్ మెర్సీ ఇండియా ఫౌండేషన్) ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ జ్యోతి రామచంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ పూజారి నర్సిములు హాజరయ్యారు. కార్యక్రమంలో జిల్లా సమన్వయకర్త హజమ్మ, మండల సమన్వయకర్త నర్సిములు, ధన్వాడ, ఉట్కూర్ మండల ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు చైతన్యంతో ముందుకు రావాలని, తమ హక్కులను సాధించుకోవడానికి కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య కార్డులు, స్వయం ఉపాధి వంటి పథకాలను వినియోగించుకోవాలని తెలిపారు. ప్రతి పథకం మహిళల అభివృద్ధి దిశగా ఉండటంతో వారు ఆర్థిక, సామాజిక, రాజకీయంగా ఎదగాలని సూచించారు. జిల్లా సమన్వయకర్త హజమ్మ మాట్లాడుతూ జోగిని వ్యవస్థ నిర్మూలన, బాల్య వివాహాల నివారణకు శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. చదువు మధ్యలో ఆపిన బాలికలకు వృత్తి విద్యా కోర్సులు అందిస్తున్నామని, మహిళలకు కుట్టు కేంద్రాలు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని వివరించారు. ఈ సదస్సులో గ్రామ ప్రజలు, మహిళలు, ఆరోగ్య కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కూలీలకు రూ.600 దినసరి కూలి ఇవ్వాలి

**తహసిల్దార్‌కు వ్యవసాయ కార్మిక సంఘం వినతి**

**ధన్వాడ, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** వ్యవసాయ కూలీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ధన్వాడ మండల తహసిల్దార్ సింధుజ కి వినతి పత్రం సమర్పించారు. సంఘం జిల్లా కోశాధికారి వై. రాజు మాట్లాడుతూ కూలీలకు రోజువారీ కూలిని రూ.600కు పెంచాలని కోరారు.అదేవిధంగా వ్యవసాయ కూలీలను గుర్తించి సంవత్సరానికి రూ.12,000 ఆర్థిక సహాయం అందించాలని ఆత్మీయ భరోస్తా పథకం కింద భూమిలేని నిరుపేదలకు నెలకు రూ.1,000 చొప్పున సంవత్సరానికి రూ.12,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు.కాంట్రాక్ట్/నెట్‌వర్క్ విధానంలో పనిచేస్తున్న కూలీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. అలాగే మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కథలప్ప నాగ నరసింహులు, కురువ వెంకటప్ప, గుడ్ల రాములు, తమప్ప, చంద్రపాల్, కృష్ణ, పీవైఎల్ తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాలకు వైద్య సేవలు విస్తరించాలి

**పల్లె దవఖాన ప్రారంభోత్సవంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరసింహారెడ్డి**

**కోయిలకొండ ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాలకు వైద్య సేవలు విస్తరించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పల్లె దవాఖానాలను ప్రారంభించడం జరిగిందని మహబూబ్నగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి తెలిపారు. సోమవారం కోయిలకొండ మండలంలోని బూరుపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి తో కలిసి ఆయన పల్లె దవఖానాను ప్రారం భించారు.ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి మాట్లాడుతూ గ్రా మీణ ప్రాంతాల ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా స్థానికంగానే నాణ్యమైన వైద్య చికిత్సలు అందే విధంగా పల్లె దవఖాన అందుబాటులో ఉండడం జరుగుతుందన్నారు. పల్లె దవఖానాలో ఎంబిబిఎస్ డాక్టర్ వైద్య సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండడం జరుగుతుందన్నారు. పల్లె దవఖానలో ఉచిత వైద్య చికిత్సలు, ఉచిత మందులు రోగులకు అందించడం జరుగుతుందన్నారు. ఇట్టి అవకాశాన్ని గ్రామీణ ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ,ఎంపీడీవో ధనుంజయ్ గౌడ్, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు రాజా రఘుపతి రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జి రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై విద్యాసాగర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పెరికి వీడు సత్యపాల్ రెడ్డి, ఎమ్మెల్యే పి ఏ మాధవరెడ్డి, పల్లె దవాఖాన వైద్యాధికారి శరత్, రాంపూర్ సర్పంచ్ పటేల్ గోవర్ధన్ రెడ్డి, మల్కాపూర్ సర్పంచ్ రవి యాదవ్, అభంగ పట్టణం సర్పంచ్ సిరా వంశీ, బూరుగుపల్లి ఉపసర్పంచ్ వెంకటయ్య, కోయిలకొండ ఉపసర్పంచ్ తిరుపతయ్య గౌడ్, నాయకులు ఆనంద్, పిట్ల శేఖర్, పేట నియోజక సోషల్ మీడియా కన్వీనర్ ఎం రామస్వామి ,గ్రామ ప్రజలు ,తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు


బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకల్లో బిఆర్ఎస్ నాయకులు

**దేవరకద్ర, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** మాజీ శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు కౌకుంట్ల మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరవేసి కార్యకర్తలకు మండల అధ్యక్షులు కెబిఆర్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషించిందని తెలిపారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల్లో పార్టీ ఎల్లప్పుడు ముందుంటుందని పేర్కొన్నారు. పార్టీ స్థాపన లక్ష్యాలను గుర్తు చేసుకుంటూ వాటి సాధనకు కట్టుబడి పని చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు కోసం నిరంతరం ఉద్యమిస్తూనే క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తుంది. దీంతో ఉమ్మడి జిల్లాల్లో అన్నిచోట్ల గతం కంటే రెట్టించిన ఉత్సాహంతో పార్టీ నేతలు కార్యకర్తలు ఉన్నారు. ప్రభుత్వ వైఫల్యాలు ప్రభుత్వం పై జనంలో రోజురోజుకు పెరుగుతున్న వ్యతిరేకతతో భవిష్యత్తు తిరిగి బిఆర్ఎస్ దేన్నన్న దృఢవిశ్వాసంతో ముందుకు సాగుతుందని కౌకుంట్ల బిఆర్ఎస్ మండల అధ్యక్షులు, కార్యకర్తలు, అన్నారు. తదనంతరం బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మల శేఖర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కిష్టన్న, నీలి శ్రీనివాసులు, బిఆర్ఎస్ యువ నాయకులు, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నపిల్లలకు కన్నతల్లి తర్వాత అంగన్వాడి టీచరే తల్లి వంటి వారు

**అంగన్‌వాడి చిన్నారులకు యూనిఫామ్ పంపిణీ**

**దేవరకద్ర, కౌకుంట్ల, సీసీ కుంట, మండలాల**

**అంగన్‌వాడి వర్కర్లకు 5జి స్మార్ట్ ఫోన్లు పంపిణీ**

**దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి**



విద్యార్థులకు యూనిఫారాలు అందజేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

**దేవరకద్ర, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** చిన్నపిల్లలకు కన్నతల్లి తర్వాత అంగన్‌వాడి టీచరే తల్లి వంటి వారని, వారిని ప్రేమగా చూసుకుంటూ ప్రాథమిక విద్యను అందించడంలో టీచర్లు కీలకపాత్ర పోషిస్తున్నారని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కొనియాడారు. సోమవారం దేవరకద్ర మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అంగన్‌వాడి అధికారుల సమక్షంలో చిన్నారులకు ఏకరూప దుస్తులను ఉచితంగా దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ తెలంగాణలోని అంగన్‌వాడీలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని, ఇకపై అంగన్‌వాడి కేంద్రాల్లో ప్రీ ప్రైమరీ విద్యనభ్యసించే పిల్లలందరికీ ప్రభుత్వ పాఠశాలల తరహాలోని ఏకరూప దుస్తులను ఉచితంగా పంపిణీ చేయాలని నిర్ణయించింది. అంగన్‌వాడీ కేంద్రాలను ప్రైవేటు నర్సరీ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దడానికి విద్యా వ్యవస్థలు మార్పు తీసుకురావడానికి సర్కార్ నిర్ణయం తీసుకుందన్నారు. పిల్లలు ఆరోగ్యంగా ఎదగాలని చిన్నతనం నుంచే బడికి వెళ్లడం అలవాటు చేసుకోవాలనే సదుద్దేశంతో అంగన్వాడీ కేంద్రాలు పని చేస్తున్నట్లు తెలిపారు. పిల్లల్లో క్రమశిక్షణ చక్కటి నడవడిక నేర్పించే విషయంలో అంగన్‌వాడీ టీచర్లు మరింత బాధ్యతగా వ్యవహరించాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం పోషణ్ ట్రాకర్ యాప్ ద్వారా గర్భిణీలు, బాలింతలు, పిల్లల వివరాలను రియల్ టైంలో అప్డేట్ చేయడానికి పౌష్టికాహార పర్యవేక్షణను మెరుగుపరచడానికి వీలుగా అంగన్‌వాడి వర్కర్లకు ఆధునిక 5జి స్మార్ట్ ఫోన్లను అంగన్‌వాడి సిడిపిఓ సూపర్‌వైజర్, అధికారులతో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ఫైవ్ జి స్మార్ట్ ఫోన్ ద్వారా సాంకేతిక పరిజ్ఞానం ద్వారా సేవలను మరింత సమర్థవంతంగా అందించవచ్చు అని అన్నారు. అంగన్‌వాడీ సిబ్బంది పిల్లలు గర్భిణీలు బాలింతలకు సంబంధించిన వివరాలను సమయానుకులంగా నమోదు చేసి, ప్రభుత్వ పథకాల అమలులో కీలకపాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఈ స్మార్ట్ ఫోన్ల ద్వారా డేటా సేకరణ పర్యవేక్షణ సులభతరం అవుతుందని, సేవల నాణ్యత మెరుగుపడుతుందని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఫారుక్ అలీ, అంజన్ కుమార్ రెడ్డి, అంగన్వాడి ఐసిడిఎస్ సూపర్‌వైజర్ గీత కుమారి, దేవరకద్ర, సీసీ కుంట అంగన్‌వాడి టీచర్స్, కౌకుంట్ల అంగన్‌వాడి టీచర్స్ వరలక్ష్మి, సుమలత, అంగన్‌వాడి అధికారులు, ఎంపీడీవో శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

# లింగ వివక్షత నిర్మూలనపై అవగాహన కార్యక్రమం

## మహిళల భద్రతకు సహకరించాలి



అవగాహన కల్పిస్తున్న షీటీం సభ్యులు

**నారాయణపేట ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రంలో మహిళల భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ డా. వినీత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా తెలంగాణ రాష్ట్ర మహిళా భద్రత విభాగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. జిల్లా కేంద్రంలోని న్యూ బస్టాండ్, ఓల్డ్ బస్టాండ్ ప్రాంతాల్లో భరోసా సెంటర్ టీం ఇంచార్జి ఎస్ఐ శిరీష ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఇందులో టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య పాల్గొని మహిళల భద్రతపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అధికారులు లింగ వివక్షత, మహిళలపై హింస, బాలలపై దాడులు, పితృస్వామ్య ధోరణులపై ప్రజలకు అవగాహన కల్పించారు. స్త్రీలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నందున లింగ వివక్షతకు చోటు ఉండకూడదని పేర్కొన్నారు. బాల కార్మికత్వాన్ని నిర్మూలించి పిల్లల విద్యపై దృష్టి పెట్టాలని సూచించారు అలాగే బాధిత మహిళలకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భరోసా సెంటర్ ద్వారా మెడికల్ సహాయం, కౌన్సిలింగ్, రక్షణ వంటి సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు అవసరమైనప్పుడు భరోసా సెంటర్ నంబర్ 8712670419, షీ టీమ్స్ నంబర్ 87120270398ను సంప్రదించాలని సూచించారు మహిళలు తమ హక్కులపై అవగాహన పెంపొందించుకోవాలని, ఎలాంటి వేధింపులుఎదురైనా భయపడకుండా పోలీసులను సంప్రదించాలని సూచించారు.అత్యవసరసమయంలో 100లేదా 112, మహిళా హెల్ప్‌లైన్ 1091, మహిళల ప్రత్యేక సహాయం కోసం 181,బాలలకోసం 1098 నంబర్లను వినియోగించాలని కోరారు ఈ కార్యక్రమంలో భరోసా సెంటర్ సిబ్బంది రాధిక, ప్రమీల, శారదా, నాగలక్ష్మి, మహిళలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌వీ ఫీజు పోరుబాట కలెక్టర్‌కు వినతి


కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**నారాయణ పేట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ పోరుబాట" కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు కోరం శివరాజ్ రెడ్డి నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా రెవెన్యూ కలెక్టర్ శ్రీనుకి ప్రతినిధులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కోరం శివరాజ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సుమారు 8వేలకోట్ల రూపాయల ఫీజు రీయాంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చినట్లు పేర్కొన్నారు. ఫీజు రియాంబర్స్‌మెంట్ నిధులు విడుదల కాకపోవడంతో విద్యార్థులు పైచదువులకు వెళ్లలేకపోవడం ప్రభుత్వ,ప్రైవేట్ కళాశాలలు ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం వల్ల ఉద్యోగ అవకాశాలను కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పెద్ద కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తూనే 13 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఎన్నికల ముందు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను గ్రీన్ ఛానల్ ద్వారా వెంటనే చెల్లిస్తామని హామీ ఇచ్చినా ఇప్పటివరకు అమలు చేయలేదని ఆరోపించారు.ఈ కారణంగా విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురై సరైన విద్యను పొందలేకపోతున్నారని తెలిపారు.ఇంకా రీయాంబర్స్‌మెంట్ నిధులు విడుదల కాకపోవడంతో కొన్ని విద్యాసంస్థలు హైకోర్టును ఆశ్రయించాయని, ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయకపోవడంతో 2026,27 విద్యాసంవత్సరం నుండి విద్యార్థుల నుంచే ఫీజులు వసూలు చేసుకునే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పేట బీఆర్ఎస్‌వీ నాయకులు వినయ్ రెడ్డి, బాబు, అనిల్‌కుమార్,ఎండిసమీర్,శ్రవణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ ఉనికి కోసమే మాజీ ఎమ్మెల్యే అసత్య ప్రచారాలు



మాట్లాడుతున్న మార్కెట్ చైర్మన్ శివారెడ్డి

**నారాయణపేట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలపై మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి చేస్తున్న విమర్శలు అర్థరహితమని, అవి కేవలం రాజకీయ ఉనికిని కాపాడుకునేందుకే చేస్తున్నారని మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి తీవ్రంగా విమర్శించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు జిల్లాలో కేవలం ఒకటి రెండు కేంద్రాలే ప్రారంభమయ్యాయని చెప్పడం అవాస్తవమని, ఐకేపీ, మెప్మా, ఎఫ్‌పీఓల ద్వారా 160 కొనుగోలు కేంద్రాలు పూర్తిస్థాయిలో పనిచేస్తున్నాయని తెలిపారు. పేట నియోజకవర్గంలోనే 75 వరి కొనుగోలుకేంద్రాల్లో కొనుగోలు ప్రక్రియ కొనసాగుతోందన్నారు. ఎమ్మెల్యే డా చిట్టెం పర్ణికరెడ్డి, జిల్లా కలెక్టర్, సివిల్ సప్లై అధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. గన్నీ బ్యాగులు,తాగునీరు,నీడ వంటి సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని, కొద్ది కేంద్రాల్లో మాత్రమే సాంకేతిక సమస్యల వల్ల ఆలస్యం జరిగిందని వివరించారు. గత బీఆర్ఎస్ పాలనలో రైతులు గన్నీ బ్యాగులు,లారీల కోసం ఇబ్బందులు పడ్డ విషయాన్ని మాజీ ఎమ్మెల్యే మరిచిపోయారా అని ప్రశ్నించారు. ఇకనైనా అనవసర ఆరోపణలు మానుకొని అభివృద్ధికి సహకరించాలని సూచించారు. ప్రస్తుత ప్రభుత్వం రైతు పక్షపాతిగా పనిచేస్తోందని, గ్రేడ్‌ఏ రకానికి రూ.2,389, సాధారణ రకానికి రూ.2,360 మద్దతు ధరతో పాటు సన్న రకాలకి రూ.500 బోనస్ ఇస్తోందని తెలిపారు. దళారుల మాటలు నమ్మి తక్కువ ధరకే ధాన్యం అమ్మకుండా, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయ శరణప్ప, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి సలీం, జిల్లా నాయకులు పళ్ళ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**ఎన్ఎస్ఎస్ శిబిరం ముగింపు కార్యక్రమంలో ఉపకులపతి ఆచార్య జి.ఎన్. శ్రీనివాస్ పిలుపు**



ముగింపు శిబిరంలో మాట్లాడుతున్న వీసీ శ్రీనివాస్

**మహబూబ్‌నగర్/ దేవరకద్ర ఏప్రిల్ 27, ప్రభాత వార్త :** యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండటం అత్యంత అవసరమని, మద్యపానం, మాదక ద్రవ్యాలు వంటి అలవాట్లు వ్యక్తి జీవితాన్ని మాత్రమే కాకుండా కుటుంబం, సమాజంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతాయని పాలమూరు విశ్వవిద్యాలయ ఉపకులపతి జిఎన్ శ్రీనివాస్ హెచ్చరించారు. పాలమూరు యూనివర్సిటీ పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో నిర్వహించిన ఏడు రోజుల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం లక్ష్మీ మపల్లి గ్రామంలో ఘనంగా ముగిసింది. గ్రామాభివృద్ధి, సామాజిక చైతన్యం, సేవాభావం పెంపొందించడమే లక్ష్యంగా ఈ శిబిరాన్ని నిర్వహించారు.శిబిరం ఏడవ రోజు నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి ఉపకులపతి ఆచార్య జి.ఎన్. శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు, గ్రామ ప్రజలకు మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా కొనసాగుతున్న బాల్యవివాహాలు, వరకట్న వ్యవస్థ, మూఢనమ్మకాలు, పర్యావరణ కాలుష్యం, నిరక్షరాస్యత వంటి సమస్యలను తొలగించడంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కీలకపాత్ర పోషించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ యూనిట్-1 వలంటీర్లు రూపొందిం చిన ఇంటింటి సర్వే సమగ్ర నివేదికను ఉపకులపతి ఆచార్య జి.ఎన్. శ్రీనివాస్ గ్రామ సర్పంచ్ లక్ష్మీ ఆంజనేయులు, ఉపసర్పంచ్ కవితలకు అందజేశారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డా. రవికుమార్, వార్డు సభ్యుడు రాములు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కరివెన బీటీ రోడ్డు పనులకు శ్రీకారం

**భూత్పూర్,ఏప్రిల్ 27,ప్రభాతవార్త :** ఎంతో కాలంగా కరివెన, ఎల్‌కె తండా,పెద్దతండా,వాల్యతండా,మీట్యతండా ప్రజలు బీటీ రొడ్డు సౌకర్యం లేక కచ్చారొడ్డుతో ఎన్నో అవస్థలు పడ్డారు.ప్రజల అవస్థల్ని గుర్తించిన దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్ భూత్పూర్-నాగర్‌కర్నూల్ మెయిన్ రోడ్ నుంచి కరివెన వరకు బీటీ రోడ్ నిర్మాణానికి నిధులు చేయగా,బీటీ రొడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు.సోమవారం ఎమ్మెల్యే జీఎంఆర్ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి బీటీ రొడ్డు పనులకు ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రేకులపాటి భూపతిరెడ్డి,కరివెన గ్రామ సర్పంచి నాగరాణిలతో పాటు కాంగ్రెస్ నాయకులు అశోక్‌రెడ్డి,మధుసూధన్‌రెడ్డి,చెన్నకేశవరెడ్డి,రాఘవేందర్‌రెడ్డి,నరేందర్‌రెడ్డి,మాధవరెడ్డి ,ఇస్మాయిల్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్న ఎమ్మెల్యే

**పెద్దమందడి,ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** నేడు మంగళవారం ఐకెపి ఆధ్వర్యంలో పెద్దమందడి మండలంలోని వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడానికి వనపర్తి ఎమ్మెల్యే హాజరవుతున్నట్లు ఏటీఎం సక్రు నాయక్ తెలిపారు. మంగళవారం ఉదయం 8 గంటల 30నిమిషాలకు మణిగిల్ల, ఉదయం 9గంటలకు హమ్మ పల్లి , 9 గంటల 30 నిమిషాలకు అలవాల, 10 గంటలకు చిన్న మందడి, 10 గంటల 30 నిమిషాలకు దొడగుంటపల్లి, 11 గంటలకు పామిరెడ్డిపల్లి,11:30 నిమిషాలకు జంగమయ్య పల్లి గ్రామాలలో ఎమ్మెల్యే చేతుల మీదుగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు ఏపీఎం సక్రు నాయక్ తెలిపారు. వనపర్తి మార్కెట్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి , వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసిలు, స్థానిక సర్పంచులు, ప్రజాప్రతినిధులు, రైతులు హాజరు కావాలని వారు కోరారు.

## కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ

**ఉప్పునుంతల, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** మండలంలోని తిర్మలాపూర్ గ్రామంలో సోమవారం ఉపాధికూలీలకు గ్రామ సర్పంచ్ బిరిగెల శ్రీకాంత్ ఓఆర్ ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారికి పలు సూచనలు, సలహాలు అందించారు.ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉపాధిపనులను పూర్తి చేసుకొని ఇంటికి వచ్చిన తర్వాత ఓ ఆర్ఎస్‌ను నీటిలో కలిపి త్రాగుతే వడదెబ్బకు గురికాకుండా ఉంటారని అవగాహన కల్పించారు. అదేవిధంగా ఎండలో పని చేయడం పట్ల చిన్న పిల్లలతో సహా ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని సర్పంచ్ బరిగెల శ్రీకాంత్ ఉపాధి కూలీలకు అవగాహన కల్పించారు.

## పిడుగుపాటుకు రెండు కోడెల మృతి

**దామరగిద్ద, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** దామరగిద్ద మండలం పిడెంపల్లి గ్రామంలో పిడుగుపాటుకు రెండు కోడెలు మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన రైతు కావలి బిచ్చన్నకు చెందిన ఈ కోడెలు పిడుగుపాటుకు గురై అక్కడికక్కడే చనిపోయాయి. ఈ ఘటనతో రైతుకు సుమారు రూ.1,40,000 విలువైన ఆస్తి నష్టం వాటిల్లింది. ఈ విషయం తెలుసుకున్న గ్రామ రైతులు సంఘీభావం వ్యక్తం చేస్తూ బాధిత రైతును ఓదార్చారు.ఈ ఘటనపై గ్రామ కార్యదర్శి, సర్పంచ్, తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుని తగిన నష్టపరిహారం అందించాలని భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా విద్యుత్ ప్రముఖ్ మహిపాల్ కావలి కోరారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు

**పెద్దమందడి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** పెద్దమందడి మండల కేంద్రంలోని సోమవారం ఘనంగా టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ నాయకులు జరుపుకున్నారు. టిఆర్ఎస్ పార్టీ తన 25 ఏళ్ల ప్రస్తానాన్ని పూర్తిచేసుకుని 26వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు పెద్దమందడి మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలంగాణ తల్లిని పూలమాలలు వేసిన అనంతరం గ్రామ పార్టీ అధ్యక్షులు సేనాపతి గులాబీ జెండాను ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు జగదీశ్వరి రాంపాటి, ఉపాధ్యక్షులు జంగం రమేష్, పురుషోత్తం రెడ్డి, శుక్ర శ్రీనివాస్, బ్రహ్మయ్య, బగ్గే దాసు, సింగిరెడ్డి, రాజు, బొమ్మ పూతల నరసింహ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయం

**పార్టీ మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్**

**రాజాపూర్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** తెలంగాణలో రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని రాజపూర్ మండల భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు మేకల శ్రీశైలం యాదవ్ అన్నారు. సోమవారం రాజాపూర్ మండల ముఖ్య కూడలిలో బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చౌరస్తాలో పార్టీ మండల అధ్యక్షులు మేకల శ్రీశైలం యాదవ్ బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విరక్తి చెందుతున్నారని, రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నర్సింలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి

**చిన్నచింతకుంట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని విశ్వ హిందూ పరిషత్ మండల అధ్యక్షులు చింతకాయల శివయ్య డిమాండ్ చేశారు. సోమవారం గో ఆరాధన దినోత్సవం సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో తహసిల్దార్ ఎల్లన్నకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే గోవును సంరక్షించుకునే బాధ్యత ప్రతి భారతీయుడు పై ఉందన్నారు. సనాతన ధర్మంలో గోవుకు ప్రత్యేక స్థానం ఇచ్చారని అలాంటి గోమాతను పూజించి ఆరాధించాలన్నారు. గో సంరక్షణకు ప్రతి హిందువు నడుం బిగించాలని ఆయన కోరారు. వన్యప్రాణులను హింసిస్తే శిక్షలు ఉన్నాయి కానీ గోమాతను హింసిస్తే ఏ ఒక్క శిక్ష లేదని పరిషత్ నాయకులు కురువ రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. గో ఆదారిత వ్యవసాయం సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇస్తుందన్నారు. గోవును రక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మేస్త్రి సంజీవ, కుమ్మరి గోవర్ధన్, డాక్టర్ వెంకటేశ్వర రెడ్డి, పోతు వెంకటేష్, చాకలి రమేష్, ఆంజనేయ చారి, బుడగ జంగం అంజన్న, తిరుపతి తదితరులు ఉన్నారు.

### కొల్లాపూర్ ఆర్ఐడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో

## ఉచిత సమ్మర్ క్యాంప్ : ఎంఈఓ పి.ఇమాన్యుయేల్

**కొల్లాపూర్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** కొల్లాపూర్ పట్టణంలోని ఆర్ఐడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న ఉచిత సమ్మర్ క్యాంప్ కొనసాగుతోంది. ఈ క్యాంప్‌ను సంకల్ప సిద్ధి కార్యక్రమంలో భాగంగా ఫిలడెల్ఫియా తెలంగాణ అసోసియేషన్, ఆర్ఐడి పూర్వ విద్యార్థుల సంక్షేమ సంఘం సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య ఆకర్షణగా ప్రముఖ ఐఏఎస్ ట్రైనర్ మోటివేషనల్ స్పీకర్ ఆకెళ్ల రాఘవేంద్ర ప్రతిరోజూ విద్యార్థులతో జూమ్ ద్వారా ఆన్‌లైన్ సెషన్లు నిర్వహిస్తున్నారు. ఈ సెషన్లలో విద్యార్థులకు లక్ష్య నిర్ధారణ, సమయ నిర్వహణ, చదువు పద్ధతులు, జీవిత నైపుణ్యాలపై మార్గదర్శనం అందిస్తున్నారు. మొత్తం 25 మంది విద్యార్థులు ఈ సమ్మర్ క్యాంప్‌లో పాల్గొంటున్నారు. కార్యక్రమంలో కటికనేని సాయి ప్రసాద్ రావు అధ్యక్షుడు, ఆర్ఐడి అలుమ్ని వెల్ఫేర్ సొసైటీ, పి.ఇమాన్యుయేల్ ఎంఈఓ, కొల్లాపూర్ పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. అదేవిధంగా ఉపాధ్యాయులు డి.శ్రీకాంత్, ఎం.వెంకట కృష్ణ, పి. కుర్మయ్య ఈ కార్యక్రమంలో భాగమయ్యారు. ఈ సమ్మర్ క్యాంప్‌లో విద్య, నైతిక విలువలు, కెరీర్ గైడెన్స్, స్పోకెన్ ఇంగ్లీష్, గణితం, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలపై శిక్షణ అందిస్తున్నారు. ప్రతిరోజూ నిర్వహిస్తున్న జూమ్ సెషన్లు విద్యార్థులలో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నాయని నిర్వాహకులు తెలిపారు.

## ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు

**మిడ్జిల్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్, జిల్లా మిడ్జిల్ మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ 25వ ఆవిర్భావ దినోత్సవం డా. చర్లకోల లక్ష్మారెడ్డి నాయకత్వంలో పార్టీ జెండాను ఎగరవేసి ఘనంగా వేడుకలు చేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ జిల్లా నాయకులు సుధా బాల్రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక మన గులాబీ జెండా 14 ఏళ్ల పాటు అలుపెరుగని పోరాటంతో కెసిఆర్ రాష్ట్రాన్ని పరిపాలించారని తెలిపారు. రానున్న రోజుల్లో టిఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని కేసీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి అవుతారని ప్రతి కార్యకర్త పట్టుదలతో పార్టీకి కృషి చేయాలని తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలలో పార్టీ జెండాల ఎగరవేసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. మిడ్జిల్ మండల కేంద్రానికి చెందిన బిజెపి పార్టీ నాయకులు కావలి వెంకటయ్య, బరిగల బుచ్చయ్య తదితరులు సుధాపాల్ రెడ్డి చేత కండువా పార్టీ కండువా వేసుకొని డిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాండు యాదవ్, మాజీ ఎంపీపీ బరిగెల సుదర్శన్, మాజీ జెడ్పిటిసి శశిరేఖ బాలు, సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు జంగారెడ్డి, దోనూరు గ్రామ సర్పంచ్ శ్రీనివాసులు గౌడ్, జగన్ గౌడ్, జైపాల్ రెడ్డి, గంజి కృష్ణ, గంజి శేఖరు, సుకుమారు, శ్రీనివాసులు, ఆచారి, రవీంద్ర భాస్కర్, రవీందర్, చెన్నయ్య, సురేష్ కుమార్, దానయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్ర స్వామి జాతర మహోత్సవం

**నవాబుపేట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** ప్రతి ఏటా జరిగే వీరభద్ర స్వామి జాతర మహోత్సవ వేడుకలు భక్తులతో అట్టహాసంగా జరిగాయని గ్రామ సర్పంచ్ దర్పల్లి అనసూయ యాదయ్య అన్నారు. మండల పరిధిలోని లోకిరేవు గ్రామ వీరభద్రస్వామి జాతర మహోత్సవాలను శనివారం నుంచి మూడు రోజులపాటు నిర్వహించనున్నట్లు దేవాలయ నిర్వాహక కమిటీ సభ్యులు తెలిపారు. మొదటిరోజు సుప్రభాత స్తోత్ర పారాయణం, దేస్వస్థి, ఉపనిషత్ పారాయణం భక్తులకు దర్శనము స్వామివారి ఊరేగింపు అగ్నిగుండం రథోత్సవం, తేరు అట్టహాసంగా జరిగాయన్నారు. రెండోరోజు కలశాలతో పూజా కార్యక్రమం, మూడో రోజైన సోమవారం అన్న ప్రసాదం, సహస్ర దీపార్చన బండ్లు ఊరేగింపుగా అధిక సంఖ్యలో భక్తులతో కిటికిటలాడి ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించారన్నారు. ప్రతి ఏటా నిర్వహించే ఈ జాతర ప్రతి ఏటా అంగరంగ వైభవంగా నిర్వహిస్తూ ఈ సంవత్సరం ఇంకా కన్నుల పండుగగా అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారని గ్రామ ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు తదితరులు అన్నారు.

## బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నవాబుపేట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** బీఆర్ఎస్ 26వ ఆవిర్బవ దినోత్సవం సోమవారం గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించారు. మండలంలోని అంబేద్కర్ చౌరస్తా లో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు మాడిమూడి నరసింహులు ఆధ్వర్యంలో జెండాను ఎగురవేశారు. మండల వ్యాప్తంగా గ్రామాల్లో పార్టీ గద్దెల వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు. లోకి రేవు సర్పంచ్ అనసూయ యాదయ్య, గ్రామ టిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. మండల కేంద్రంలో మండల అధ్యక్షులు మాదబోలి నరసింహులు, టిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎన్మన్‌గండ్ల, రుద్రారం, కొల్లూరు, లింగంపల్లి, కాకర్లపాడు, కొండాపూర్ పలు గ్రామాల్లో టిఆర్ఎస్ ఆవిర్భావ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ 26 ఏళ్ల ప్రస్థానంలో కేసీఆర్ తెలంగాణ ప్రజలకు అండగా నిలిచి ప్రజల గుండెల్లో నిలిచారన్నారు. 10 సంవత్సరాల అధికారంలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. తెలంగాణలో అమలు చేసిన పథకాలు దేశంలో ఏ రాష్ట్రం అమలు చేయలేదన్నారు. తెలంగాణకు అనేక సందర్భాల్లో పలు అవార్డులు కూడా వచ్చాయన్నారు. ఎప్పటికైనా వచ్చేది కేసీ ప్రభుత్వ మేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ నాయకులు గ్రామ నాయకులు వార్డు సభ్యులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ ప్రజా ప్రతినిధులు తదితరులు పాలొన్నారు.

## కుడికిల్ల గ్రామంలో తీరిన తాగునీటి కష్టాలు

### సర్పంచ్ జూపల్లి రఘుపతిరావు

**కొల్లాపూర్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** కొల్లాపూర్ మండల పరిధిలోని కుడికిల్ల గ్రామంలోని నీటి పైప్ లైన్ మరమ్మతులపై చొరవ చూపిన సర్పంచ్ జూపల్లి రఘుపతిరావు కుడికిల్ల గ్రామ ప్రజల దాహార్తి సమస్యను తీర్చారు. కుడికిల్ల గ్రామంలో రెండు రోజులుగా పైప్ లైన్ లీకేజీలతో తాగునీరు సరిగా రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న వెంటనే గ్రామ సర్పంచ్ జూపల్లి రఘుపతిరావు వెంటనే స్పందించి అధికారులతో మాట్లాడి వెంటనే మరమ్మతులు చేయించారు. సర్పంచ్ కృషి లీకేజీ ఉన్న చోట కొత్త పైపులు వేయించి పైప్ లైన్ వాల్ లు రిపేర్ చేయించి ప్రెషర్ పెంచి ప్రతి వార్డుకు నీరు అందేలా చర్యలు తీసుకున్నారు. గ్రామస్తులు మా కష్టం తెలిసిన వెంటనే స్పందించి నీళ్లు వచ్చేవిధంగా చేసిన సర్పంచ్ జూపల్లి రఘుపతిరావు కి కృతజ్ఞతలు తెలియజేస్తూ మంత్రి జూపల్లి కృష్ణారావు స్ఫూర్తితో మా కుడికిల్ల గ్రామానీ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నరని గ్రామ ప్రజలు మహిళలు, గ్రామ పెద్దలు సంతోషం వ్యక్తం చేశారు.

## నిర్మాణం పూర్తికాని ఇందిరమ్మ నమూనా ఇల్లు

### నమూనా ఇందిరమ్మ ఇల్లు.. రిబ్బన్ కటింగ్ ఎప్పుడు?

**బాలానగర్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** బాలానగర్ మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయ పరిసరాలలో 10 నెలల క్రితం ఇందిరమ్మ నమూనా ఇల్లు నిర్మాణానికి ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి శంకుస్థాపన చేశారు. యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేసి ఇతరులకు ఆదర్శంగా నిలవాల్సిన ఈ నమూనా ఇల్లు ప్రస్తుతం అర్ధాంతరంగా ఆగిపోయింది. ఇక లబ్ధిదారులు మాత్రం తమ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకుని గృహ ప్రవేశాలు పూర్తి చేసుకోగా ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఈ నమూనా ఇందిరమ్మ ఇల్లు మాత్రం ఇంకా పూర్తి కాలేకపోవడం పై ప్రజలు చర్చించుకుంటున్నారు. నమూనా ఇల్లు ఎప్పుడు పూర్తి అవుతుంది? రిబ్బన్ కటింగ్ ఎప్పుడు?" అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై హౌసింగ్ ఏఈ దినేష్‌ను వివరణ కోరగా.. త్వరలోనే పనులను తిరిగి ప్రారంభించి పూర్తి చేస్తామని తెలిపారు.

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో నాయకులు

**శ్రీరంగాపూర్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం దినోత్సవ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు కంబలాపూర్ గ్రామ సర్పంచ్ విజయ్ కుమార్ రెడ్డి ఘనంగా జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంచడం జరిగింది. అనంతరం పార్టీ స్థాపన లక్ష్యాలు ప్రజలకు చేసిన సేవలు గురించి నాయకులు ప్రసంగించారు. గ్రామ అభివృద్ధి కోసం బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ సింగల్ విండో అధ్య క్షులు సుదర్శన్ రెడ్డి మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు గౌడు నాయక్, మాజీ సర్పంచులు, బక్కన్న, మంజుల రాజవర్ధన్ రెడ్డి, వార్డు మెంబర్లు, మాజీ వార్డు సభ్యులు, బిఆం ఎస్ నాయకులు, యువకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్నారులకు రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా ఏర్పాటు

### బాల్య వివాహాలను కట్టడి చేయడంలో పురోగతి

### మాదక ద్రవ్యాల నిర్మూలన జిల్లాగా అడుగులు

### అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు శీమ్యా నాయక్



చిన్నారులకు రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా పత్రాలు అందజేస్తున్న అదనపు కలెక్టర్

**వనపర్తి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** జిల్లాను మాదకద్రవ్యాల రహితంగా మార్చేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్య నాయక్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ బాలల భద్రత, రక్షణ, మాదకద్రవ్యాల వ్యతిరేక సంక్షేమ వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్య నాయక్, అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, డీఎస్పీ బాలాజీ నాయక్ హాజరయ్యారు. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఏప్రిల్ 27వ తేదీ నుంచి మే రెండో తేదీ వరకు ప్రభుత్వం బాలల భద్రత, రక్షణ, మాదకద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాలను నిర్వహిస్తోందని తెలిపారు. అందులో భాగంగానే నేడు జిల్లాలోని బాలసదనం చిన్నారులకు జిల్లా కలెక్టర్ చొరవతో రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా ఏర్పాటు చేయించి వారికి పత్రాలను అందజేయడం జరిగిందని తెలిపారు. బాలల భద్రత వారి సంరక్షణ ప్రభుత్వానికి ప్రధాన ప్రాధాన్యత అని అదనపు కలెక్టర్ తెలియజేశారు. ఇప్పటికే జిల్లాలో బాల్యవివాహాలను కట్టడి చేయడంలో మంచి పురోగతి సాధించినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా డ్రగ్స్ వల్ల జీవితాలు నాశనం అవుతాయని, యువత, పిల్లలు మాదకద్రవ్యాల బారిన పడకుండా జిల్లాను మాదకద్రవ్యాల రహితంగా తీర్చిదిద్దేందుకు అన్ని రకాల చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం డిఎస్పీ బాలాజీ నాయక్ మాట్లాడుతూ జిల్లాను మాదకద్రవ్యాల రహితంగా తీర్చిదిద్దేందుకు అన్ని రకాల చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మాదకద్రవ్యాలకు బానిసైన వారిని మత్తు పదార్థాలను మాన్పించేందుకు డి అడిక్షన్ సెంటర్ ద్వారా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లా ఏ విధంగా అయితే బాల్యవివాహాల నిర్మూలనలో మంచి పురోగతివి దిశగా ముందుకెళుతుందో అదే విధంగా మాదకద్రవ్యాలను నిర్మూలన విషయంలోనూ పురోగతి సాధించాలని విజ్ఞప్తి చేశారు. అంగన్వాడీలు ఇందులో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారాన్ని పోలీసులకు అందించడం ద్వారా అరికట్టడానికి దోహదపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చేతుల మీదుగా బాలసదనం చిన్నారులకు రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా పత్రాలను జారీ చేయడంతో పాటు, స్పోర్ట్స్ కిట్ ను కూడా అందజేశారు. అదేవిధంగా బాలసదనం విద్యార్థులు బాగా చదువుకుని పదవ తరగతి ఇంటర్లో మంచి ఫలితాలు సాధించిన వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. అదేవిధంగా మిషన్ వాత్సల్య దత్తతకు సంబంధించిన పోస్టర్ను, అడాప్షన్ హెల్ప్ డెస్క్ సంబంధిత పోస్టర్లను అధికారులు ఆవిష్కరించారు. సమావేశంలో జడ్పి సీఈవో యాదయ్య, డిఆర్డిఓ ఉమాదేవి, డిసిపిఓ రాంబాబు, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు మేము సేవ చేయడానికి వచ్చాం...

### దేవరకద్ర నియోజకవర్గ ప్రజల

### ఆశీస్సులతో పదేళ్ల వరకు ఎమ్మెల్యేగా ఉంటాం

### దేవరకద్ర నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం

### ఇంటిగ్రేటెడ్ స్కూల్ తరలించాలనడం సరైనది కాదు

### దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**దేవరకద్ర, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన కర్తవ్యం అని, ప్రజల అభివృద్ధికి కట్టుబడి పని చేస్తూ, సంక్షేమ పథకాలను ప్రతి అర్హుడికి చేరవేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, రాజకీయాలకు మేము సేవ చేయడానికి వచ్చాం తప్ప, దోచుకోవడానికి రాలేదు నిస్వార్థంగా ప్రజలకు పని చేయడానికి ఉన్నాం, దొంగ పనులు చేసి సంపాదించే అవసరం మాకు లేదు అని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఇటీవల నిర్వహించిన ప్రెస్ మీట్‌లో చేసిన ఆరోపణలను ఖండిస్తూ, సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ దేవరకద్ర నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు తనకు ఎల్లప్పుడూ ఉన్నాయని వారి మద్దతుతో మరో పదేళ్లు ఎమ్మెల్యేగా కొనసాగుతానని అన్నారు. నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటానని తెలిపారు. ప్రజల సహకారం ఉంటే ఇంకా మంచి సేవలు అందించగలరని పేర్కొన్నారు. దేవరకద్ర నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యంగా ప్రణాళిక రచించుకుని ముందుకు పోతున్నానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ తరలించలానడం సరైనది కాదు, ఇంటిగ్రేటెడ్ తరలించాలని సంతకాల సేకరణ చేస్తున్న వారు కనీసం నన్ను సంప్రదించలేదు అన్నారు. మీ ప్రభుత్వంలో తీసుకొచ్చిన ఇంథనల్ కంపెనీ వల్ల సుమారు 26 గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఆ కంపెనీ మూసి వేయించేందుకు ప్రయత్నం చేయండి. మేము మీకు సపోర్ట్ గా ఉంటామన్నారు. చిన్నచింతకుంట మండలంలో ఎక్కడ కూడా స్కూల్‌కు అవసరమైన 25 ఎకరాల భూమి లేదన్నారు. కురుమూర్తి జాతర వద్ద ఉన్న స్థలం జాతర అవసరాలకు సరిపోతుందన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తున్న ప్రాంతంలో నాకు ఇంచు భూమి లేదు. స్థలం ఉన్నట్లు నిరూపిస్తే మీకే ఇచ్చేస్తానన్నారు. నాకు ఉన్నదే ఐదు ఎకరాల భూమి మీలాగా వందల ఎకరాలు భూమి లేదన్నారు. ఇప్పటివరకు ఎవరిని కేసులు పెట్టి బెదిరించి పార్టీలోకి తీసుకోలేదు, ఆ అవసరం మాకు లేదు అన్నారు. నీ పదేళ్ల పాలనలో, మా పాలనలో నమోదైన కేసుల లెక్క తీద్దాం అన్నారు. అదేవిధంగా పేరూరులో ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతుంటే అడ్డుకున్నందుకు మా కార్యకర్తలపై ఉల్టా కేసులు పెట్టించిన ఘనత మీది. మీలా మేము ఎన్నడూ అక్రమ కేసులు పెట్టలేదన్నారు. సంతోష్ రెడ్డి పై కేసులు పెట్టింది మీరు. మీ ప్రభుత్వ హయాంలోనే అతనిపై 9 కేసులు నమోదయ్యాయి అన్నారు. నియోజకవర్గంలో ఇసుక దోపిడీ జరుగుతుందని మీరు అంటున్న ఆరోపణలు అవాస్తవం. మా తమ్ముడిపై అనవసరంగా టార్గెట్ చేస్తున్నారు. అతను ఆర్కిటిక్ గా తన వర్కులో చాలా బిజీగా ఉన్నాడు అన్నారు. నేను అన్నది ఎప్పుడూ ఎన్నికలు పెట్టినా 50 వేల మెజార్టీతో గెలుస్తా అన్న అంతేకానీ నువ్వు రాజీనామా చేయమంటే చేయడానికి కాదు అన్నారు. ప్రతిపక్ష నాయకుడిగా దేవరకద్ర అభివృద్ధికి సంబంధించి సలహాలు, సూచనలు, ఉంటే తప్పకుండా స్వీకరిస్తాం. అంతేకానీ చేస్తున్న అభివృద్ధిని అడ్డుకుంటే చేస్తున్న అభివృద్ధి విషయంలో అపోహాలు, అసత్యాలు, సృష్టిస్తే మీకు దేవరకద్ర ప్రజలే సరైన గుణపాఠం చెబుతారు అని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, మదనపురం మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్, మున్సిపల్ చైర్మన్ దమయంతి, వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి, భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ బాలకోటి, దేవరకద్ర మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప, రాచాల యుగేందర్, కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ ,శ్రీనివాసరెడ్డి, నరేందర్, వివిధ గ్రామాల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి విద్యార్థులకు అవగాహన

**కల్వకుర్తి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని సుభాష్‌నగర్ అంగన్వాడి కేంద్రంలో ప్రజాపాలనా-ప్రగతి ప్రణాళికలో భాగంగా 99రోజుల ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా షి టీం కల్వకుర్తి పద్మావతి, హెడ్ కానిస్టేబుల్ వెంకటస్వామిలు అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. పిల్లలు ఆరోగ్య విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సలహాలు సూచనలు అందించారు. పోషకాహారాలు తీసుకుంటే వచ్చే విటమిన్స్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ అలివేలు, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రేవల్లిలో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**రేవల్లి, ఏప్రిల్27 ప్రభాతవార్త:** బిఆర్ఎస్‌పార్టీ ఆవిర్బావం దినోత్సవ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు రేవల్లి గ్రామ అధ్యక్షుడు మల్లేష్ ఘనంగా జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంచడం జరిగింది. అనంతరం పార్టీ స్థాపన లక్ష్యాలు ప్రజలకు చేసిన సేవలు గురించి నాయకులు ప్రసంగించారు. గ్రామ అభివృద్ధి కోసం బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ, నాయకులు సుధాకర్ రెడ్డి, శివరాం రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు ఖాజా, మాజీ ఉపసర్పంచ్ అబ్బాస్ ,మాజీమండల మాజీ వార్డుసభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, యువకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**వీపనగండ్ల ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవం మండల కేంద్రంలో జెండా ఎగురవేసి ఆ పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎత్తం బాలస్వామి రైతుబంధు సమితి మాజీ మండల అధ్యక్షుడు ముంత మల్లయ్య యాదవ్ వంగూరు నారాయణరెడ్డి ఏటూరి కురుమయ్య తదితరులు పాల్గొని మాట్లాడారు. తెలంగాణ విముక్తి కోసం నాలుగు కోట్ల ప్రజలను సమైక్యంగా నడిపి తెలంగాణ రాష్ట్రాన్ని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో సాధించుకోవడం జరిగిందని ఈ ఉద్యమ ఏర్పాటులో భాగంగానే బి ఆర్ ఎస్ పార్టీ ఆవిరిభవించి తెలంగాణ రాష్ట్రాన్ని 10 సంవత్సరాల కాలం పరిపాలన చేయడం జరిగిందని వారు తెలిపారు ఇందులో భాగంగానే ప్రజలకు అనేక పథకాలు తీసుకువచ్చి పేదల ముంగిట్లోకి తీసుకుపోవడం జరిగిందని ఈ సందర్భంగా వారు అన్నారు ఈ కార్యక్రమంలో జీపు కుర్మయ్య, జుర్రు నారాయణ, అయ్యన్న, ముంత శివ యాదవ్, మంగతోటి శేఖర్ యాదవ్, సగనమోని సురేష్ తదితరులు పాల్గొన్నారు.


## ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు

**దేవరకద్ర, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండల కేంద్రంలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని, ఆరోగ్య పరిరక్షణ కోసం ఓఆర్ఎస్ ప్యాకెట్లను కౌకుంట్ల సర్పంచ్ నరేష్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో కూలీలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పని చేసే సమయంలో తగినంత నీరుతాగుతూ, ఓఆర్ఎస్ వాడటం ద్వారా డిహైడ్రేషన్ నివారించుకోవచ్చు తెలిపారు. కూలీల సంక్షేమం గ్రామ పంచాయతీకి ప్రాధాన్యమని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బుచ్చన్న, వార్డ్ మెంబర్ కావలి లక్ష్మణ్, రాకేష్, ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## లింకు ప్రొడక్ట్స్ రద్దు చేయాలని ధర్నా

**కల్వకుర్తి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** అఖిల భారత దేశ మరియు తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్‌ల పిలుపు మేరకు మన డీలర్స్ యొక్క సమస్యలైన ఎఫ్ఓఎల్, లింక్ ప్రొడక్ట్స్‌ను రద్దు చేయాలని సోమవారం ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. డీలరు కొత్త చట్టాలలో శిక్షలు లాంటి వాటిపై సోమవారం నిర్వహించిన బందు కు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లాలు, మండలాలు, గ్రామాలలోని ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, సీడ్స్ దుకాణాలను ఒక్కరోజు పూర్తిగా మూసివేసి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఇందులో భాగంగా కల్వకుర్తి డీలర్ అసోసియేషన్ సభ్యులు కూడా ధర్నాలో పాల్గొని బైక్ ర్యాలీ మరియు నిరసన చేపట్టారు. కార్యక్రమంలో డీలర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## సంఘటన్ సృజన్ అభియాన్ సమీక్షలో పాల్గొన్న ఏపి మిథున్ రెడ్డి



సమీక్షలో పాల్గొన్న ఏపి మిథున్‌రెడ్డి

**మహబూబ్‌నగర్, ఏప్రిల్27, ప్రభాతవార్త :** గాంధీభవన్‌లో టీపీసీసీ ఆధ్వర్యంలో సోమవారం " సంఘటన్ సృజన్ అభియాన్ " సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్, ఏఐసీసీ ఇంచార్జ్‌మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, డీసీసీ అధ్యక్షులు, నియోజకవర్గ కోఆర్డినేటర్లతో పీసీసీ సభ్యులతో పాటు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మల్కాజ్గిరి పార్లమెంట్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఏపి మిథున్ రెడ్డి పాల్గొన్నారు.

## మెడిసిన్ విద్యార్థికి ఆర్థికసాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**వెల్దండ, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని అల్లంతోటబావి తాండ గ్రామపంచాయతీలోని కళ్యాణ వాగు తండాకు చెందిన గిరిజన విద్యార్థి లావణ్య మెడిసిన్ చదువులకై మార్కెట్ చైర్మన్ వావిళ్ళ ఉమా మనీలా సంజీవ్ యాదవ్ రూ.30 వేలను ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణతో కలిసి మెడిసిన్ చదువుతున్న విద్యార్థి తండ్రి శంకర్ నాయక్‌కు అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సతీష్, బీచ్యా నాయక్ తదితరులు ఉన్నారు.

## నిత్య ధూప దీప నైవేద్య పథకం

### జీనుగురాల సర్పంచ్ నాగమ్మ సాయిలు

**దేవరకద్ర, ఏప్రిల్27 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం జీనుగురాల గ్రామంలోని బ్రహ్మంగారి గుడి పూజారి రాఘవేంద్ర చారికి దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదేశానుసారం ప్రభుత్వ తరఫున ధూప దీప నైవేద్య పథకంజీనుగరాల సర్పంచ్ నాగమ్మ సాయిలు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దేవాలయాలలో నిత్యపూజలు సక్రమంగా కొనసాగేందుకు ప్రభుత్వం అవసరమైన సహాయాన్ని అందిస్తుందని, దేవాలయాల అభివృద్ధి పూజారుల సంక్షేమం కోసం పలు కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈసహాయం ద్వారా పూజా కార్యక్రమాలు మరింత సక్రమంగా నిర్వహించబడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జీనుగురాల గ్రామ ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

మొదటి పేజీ తరువాయి భాగం..

చేయాలంటూ నిర్వాహకులకు ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, అధికారులు, మహిళా సమైక్యసభ్యులు , కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. జనగణ 2027, సెల్ఫ్ ఎనిమరేషన్ మొబైల్ ద్వారా వివరాలు నమోదు చేసిన ఎమ్మెల్యే జనగణన 2027 ప్రక్రియలో బాగంగా ఎమ్మెల్యే వనపర్తి లోని తన స్వగృహంలో సెల్ఫ్ ఎన్యుమరేషన్ ద్వారా వివరాలను నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సెల్ఫ్ ఎన్యుమరేషన్ ను మొబైల్ ద్వారా నుండి మే 10 తారీకు వరకు నమోదు చేసుకోవచ్చని సూచించారు. మే 11 వ తారీకు నుంచి ఇంటింటికి తిరిగే సమయంలో మనకు సెల్ఫ్ ఎన్మరేషన్ లో వచ్చిన ఐడి నెంబర్ ను ఎన్యుమరేటర్లకు తెలియజేయడం ద్వారా మన డేటా జనగణన 2027లో నమోదు అవుతుందని ఎమ్మెల్యే తెలిపారు.

## పెట్రోల్, డీజిల్ కొరతలేదు

మొదటి పేజీ తరువాయి భాగం..

కొంతసరఫరా పెరిగిందని ఆయిల్‌కంపెనీల సేల్స్ అధికారులు వివరించారు. పెట్రోల్, డీజిల్ సరఫరాలో వినియోగదారులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయిల్ కంపెనీల సేల్స్ ఆఫీసర్‌లు, పౌరసరఫరాలశాఖ అధికారిని ఆదేశించారు. జిల్లాలో డిమాండ్‌కు అనుగుణంగా పెట్రోల్, డీజిల్ సరఫరా చేస్తున్నట్లు హెచ్‌పిసిఎల్, ఐ.ఓసిఎల్ కంపెనీలసేల్స్ ఆఫీసర్‌లు వివరించారు. జిల్లా లో కృతిమంగా కొరత సృష్టిస్తే అటువంటి డీలర్ లపై చర్యలు తీసుకుంటామని అన్నారు. సమావేశం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ జెఎల్ బి.హరిప్రియ, జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్, జిల్లా పౌర సరవరాల సంస్థ డిఎం రవి నాయక్, హెచ్‌పిసిఎల్ సేల్స్ ఆఫీసర్ హర్షవర్ధన్, ఐఓ సిఎల్ సేల్స్ ఆఫీసర్ కిరణ్ పాల్గొన్నారు.

## అకాల వర్షం మార్కెట్‌లో తడిసిన ధాన్యం, రైతుల ఆవేదన

మొదటి పేజీ తరువాయి భాగం..

రైతులు ఆరోపిస్తున్నారు. ఈ పరిస్థితిపై భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు స్పందిస్తూ, తడిసిన ప్రతి గింజను కూడా ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు మార్కెట్‌కు ధాన్యం తీసుకువచ్చిన తర్వాత వర్షం పడినందున రైతుల నష్టానికి బాధ్యత మార్కెట్ అధికారులదేనని తెలిపారు. రైతులకు తక్షణమే తాడిపత్రి వంటి అవసరమైన సదుపాయాలు కల్పించాలని, ఎవరూ నష్టపోకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు శాసమూల బాలప్ప, నగర అధ్యక్షుడు ఆకుల వెంకటప్ప, నగర ఉపాధ్యక్షుడు తంగు విశ్వనాథ్ రెడ్డి, జిల్లా సహ కార్యదర్శి ప్రభు మిస్కిన్, జిల్లా కోశాధికారి పటేల్ రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

### పారదర్శకంగా విచారించాలి

### ప్రజావాణి ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

### మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి ధరావత్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని, పారదర్శకంగా విచారణ చేపట్టాలని మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి ధరావత్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ డి.జానకి పోలీస్ ప్రధాన కార్యాలయం ఛాంబర్‌లో స్వయంగా స్వీకరించి ప్రతి దరఖాస్తును పరిశీలించారు. ఈ సందర్భంగా భూమి వివాదాలు, కుటుంబ సమస్యలు, సైబర్ మోసాలు, మహిళల భద్రత, ఇతర ప్రజా సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను వివరంగా తెలుసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడి, వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ప్రతి ఫిర్యాదుదారునికి న్యాయం జరిగేలా పారదర్శకంగా విచారణ చేపట్టాలని, సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా చూడాలని అధికారులకు సూచించారు. జిల్లా ప్రజలకు ప్రజావాణి ఒక ఉత్తమ వేదికగా ఉపయోగపడుతుందని పేర్కొంటూ, ఎవరైనా తమ సమస్యలను నేరుగా పోలీసు అధికారులకు తెలియజేయవచ్చని ఎస్పీ తెలిపారు. అదేవిధంగా ఫిర్యాదులు సమర్పించిన ప్రతి వ్యక్తికి సరైన స్పందన ఇవ్వడం పోలీస్ శాఖ బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం ద్వారా పోలీసులపై విశ్వాసం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులను ఉద్దేశించి, ప్రతి ఫిర్యాదును బాధ్యతగా తీసుకుని, సమయపాలనతో పరిష్కరించాలని ఆదేశించారు.